



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 33 | శుక్రవారం 27 జూన్ 2025 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## భారత్ మౌనం ఆందోళనకరం

- ఇరాన్‌పై అమెరికా దాడులను తీవ్రంగా ఖండించిన సోనియా గాంధీ
- ఈ చర్య ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం
- గాజాలో ఇజ్రాయెల్ చర్యలతో ఈ దాడిని పోల్చిన కాంగ్రెస్ నేత
- భారత్ మౌనం ఆందోళనకరమని, బాధాకరమని వ్యాఖ్య
- ట్రంప్ విధానాల్లో మార్పు నిరాశపరిచిందని విమర్శ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూన్ 26



ఇరాన్‌పై అమెరికా జరిపిన దాడుల పట్ల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భూభాగంపై జరిగిన ఈ బాంబు దాడులను, ప్రణాళికాబద్ధమైన హత్యలను భారత జాతీయ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందని ఆమె స్పష్టం చేశారు. అమెరికా దాడులు యుద్ధాన్ని మరింత రెచ్చగొట్టే ప్రమాదం ఉందని సోనియా గాంధీ హెచ్చరించారు. ఇటీవల గాజాలో ఇజ్రాయెల్ తీసుకున్న అమానవీయ చర్యలతో ఈ సైనిక చర్యను పోలుస్తూ, అక్కడ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకున్నట్లే, ఇరాన్‌లోని ఈ దాడి కూడా సాధారణ ప్రజల జీవితాలను, ప్రాంతీయ స్థిరత్వాన్ని ప్రమాదంలో పడేస్తోందని ఆమె అన్నారు. ఇటువంటి హింసాత్మక చర్యలు మానవత్వానికి వ్యతిరేకం కావడమే కాకుండా,

- మిగతా 2లో..

## గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం...

- ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం: సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వం గంజాయి కట్టడిలో విఫలమైందని విమర్శ
- 'ఈగల్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా గంజాయిపై ప్రత్యేక నిఘా
- 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్, పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌ల ఏర్పాటు
- మద్యం ఆదాయంలో 2 శాతం డ్రగ్స్ నిర్మూలనకు కేటాయింపు
- గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం తప్పదని హెచ్చరిక




అమరావతి- సూర్య వాస్తవం, జూన్ 26

రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వీటిపై యుద్ధం ప్రకటిస్తున్నామని, ఈ పోరాటంలో ఎవరు అడ్డువచ్చినా ఉపేక్షించేది లేదని, వారిని తొక్కుకుంటూ ముందుకెళతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గంజాయి నియంత్రణ పూర్తిగా గాలికొదిలేశారని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడినందుకు టీడీపీ కార్యాలయంపై దాడులు చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గురువారం నాడు గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతతో జరిగిన సదస్సులో

- మిగతా 2లో..

## తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు

- స్పేస్ పాలసీ 4.0పై సీఎం చంద్రబాబు సమీక్ష
- రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఏపీ స్పేస్ పాలసీ
- 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాల నిర్దేశం



అమరావతి- సూర్య వాస్తవం, జూన్ 26

స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి... 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు.

గురువారం నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

### భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే

సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక

- మిగతా 2లో..




## విశాఖలో కాగ్నిజెంట్ కార్యకలాపాలు..

- మంత్రి నారా లోకేశ్ హర్షం
- విశాఖను భవిష్యత్ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా ఎంచుకున్న కాగ్నిజెంట్
- ఐటీ సంస్థకు మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు
- కాపులుప్పాడలో కాగ్నిజెంట్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు సన్నాహాలు

అమరావతి- సూర్య వాస్తవం, జూన్ 26

ఈ నిర్ణయం రాష్ట్ర యువతలో విశ్వాసం పెంచుతుందన్న లోకేశ్
సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీని ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న మంత్రి

ప్రముఖ టెక్నాలజీ సంస్థ కాగ్నిజెంట్ తమ భవిష్యత్తు కార్యకలాపాలకు విశాఖపట్నం నగరాన్ని ప్రధాన కేంద్రంగా ఎంచుకోవడం పట్ల రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కాగ్నిజెంట్ యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు

- మిగతా 2లో..



## కూటమి ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లోపించింది

- ఏపీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై జగన్ ధ్వజం
- రాజ్యాంగ ఉల్లంఘనలంటూ ఆరోపణ
- ఖనిజ సంపద తాకట్టు, సంఘటిత నిధి ప్రైవేటుపరం అంటూ విమర్శలు

అమరావతి- సూర్య వాస్తవం, జూన్ 26

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను గాలికొదిలేసి, రాజ్యాంగ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, నిధుల సమీకరణ పద్ధతులపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. 2025 జూన్ 25న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) రెండో విడత నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీలు లేదా బాండ్లు) జారీని పూర్తి చేసిందని, 9.30 శాతం అధిక వడ్డీ (కూపన్) రేటుకు రూ. 5,526 కోట్లు సమీకరించిందని జగన్ తెలిపారు. దీంతో మొత్తం

- మిగతా 2లో..

## రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్టు

- శంకుస్థాపన చేసిన షెకావత్, పవన్ కల్యాణ్
- కేంద్రం రూ.375 కోట్లతో రాష్ట్రంలో చేపట్టనున్న పర్యాటక ప్రాజెక్టులు
- ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని తిలకించిన షెకావత్, పవన్
- గోదావరి రివర్ ఫ్రంట్ నుంచి ప్రాజెక్టు ప్రాంతం పరిశీలన
- హాజరైన రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు



రాజమండ్రి - సూర్య వాస్తవం, జూన్ 26

రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం అంకురార్పణ జరిగింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## నిరంతర 'విద్యుత్' సరఫరాకు చర్యలు

- ఏపీఎస్‌పీడీసీఎల్ సమీక్షలో సిఎస్ విజయానంద్

అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 26



నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఎపిసిపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు.

- మిగతా 2లో..

# భారత్ మౌనం ఆందోళనకరం

(మొదటిపేజీ తరువాయి)

ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న ప్రయత్నాలను కూడా బలహీనపరుస్తాయని కాంగ్రెస్ నాయకురాలు నొక్కి చెప్పారు.

**'ది హిందూ'లో సోనియా గాంధీ వ్యాసం**

అంతకుముందు, సోనియా గాంధీ 'ది హిందూ' ఆంగ్ల దినపత్రికలో ఇరాన్‌పై దాడులను ఖండిస్తూ ఒక వ్యాసం రాశారు. తన వ్యాసంలో ఆమె అమెరికా, ఇజ్రాయెల్ విధానాలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తారు. ఇజ్రాయెల్ స్వయంగా అణ్వాయుధ శక్తిగా ఉన్నప్పుడు, అణ్వాయుధాలు లేని ఇరాన్‌ను నిరంతరం లక్ష్యంగా చేసుకోవడానికి నైతిక ప్రాతిపదిక ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇది ఇజ్రాయెల్ యొక్క 'ద్వంద్వ ప్రమాణం' అని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి చర్య ప్రాంతీయ శాంతికి ప్రమాదం కలిగించడమే కాకుండా, అంతర్జాతీయ విశ్వాసం, సమతుల్యతను కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని సోనియా గాంధీ అన్నారు.

**భారత్ మౌనం ప్రమాదకరం.. ట్రంప్ యూ-టర్న్ నిరాశపరిచింది**

ఇరాన్ ఏళ్లుగా భారతదేశానికి విశ్వసనీయమైన, చారిత్రక మిత్రదేశమని, అటువంటి సమయంలో భారతదేశ మౌనం 'ఆందోళన, బాధ' రెండింటికీ కారణమని సోనియా గాంధీ తన వ్యాసంలో స్పష్టంగా రాశారు. గాజాలో జరిగిన విధ్వంసంపైనా, ఇప్పుడు ఇరాన్‌లో జరుగుతున్న దానిపైనా భారతదేశం బాధ్యతాయుతమైన, స్పష్టమైన, ధైర్యమైన గొంతుతో మాట్లాడాలని ఆమె అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై కూడా ఆమె తీవ్రమైన వ్యాఖ్య చేశారు. ట్రంప్ స్వయంగా అమెరికా 'అంతులేని యుద్ధాలు', 'సైనిక-పారిశ్రామిక లాబీ'ని విమర్శించేవారని, కానీ ఇప్పుడు ఆయనా అదే మార్గంలో వెళ్తున్నారని రాశారు. ఇరాక్‌పై దాడి 'తప్పుడు ఆరోపణల' ఆధారంగా జరిగిందని, అక్కడ సామూహిక విధ్వంసక ఆయుధాలు ఉన్నాయని చెప్పారని, అవి ఎన్నడూ కనుగొనబడలేదని ట్రంప్ స్వయంగా చాలాసార్లు చెప్పిన విషయాన్ని కూడా ఆమె గుర్తుచేశారు. ఇటువంటి హింసాత్మక చర్యలు ప్రపంచ శాంతి స్థాపన ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని కాంగ్రెస్ నాయకురాలు ఉద్ఘాటించారు.

# గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం...

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ప్రసంగించారు. "రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ముఠా కక్షలకు తావులేదు. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అణచివేసింది తెలుగుదేశం పార్టీయే. మతసామరస్యాన్ని కాపాడతాం, విద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఉపేక్షించం. గంజాయి బ్యాచ్‌కు అండగా నిలిచిన వారికి తగిన గుణపాఠం చెబుతాం" అని సీఎం ఉద్ఘాటించారు.

గంజాయి నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు కూడా కలిసిరావాలని కోరారు. "ప్రజలను మెప్పించి ఓట్లు వేయించుకోవాలి కానీ, తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశవ్యాప్తంగా పండిన మొత్తం గంజాయిలో 50 శాతం ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచే ఉత్పత్తి కావడం, దానికి విశాఖపట్నం కేంద్రంగా మారడం తీవ్ర ఆవేదన కలిగించింది" అని ఆయన అన్నారు. గంజాయికి బానిసలవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల మెడికల్ షాపుల్లో కూడా మత్తుపదార్థాలు అమ్ముతున్నారన్న సమాచారం ఉందని తెలిపారు. "గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా 'ఈగల్' పేరుతో డేగ కన్ను వేసి ఉంచుతాం. ఇప్పటికైనా మారకపోతే అలాంటి వారు రాష్ట్రంలో ఉండేందుకే అనర్హులు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది" అని తీవ్రంగా హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, "రాష్ట్రంలోని 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు నెలకొల్పాం. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే '1972' నంబర్‌కు మెసేజ్ పంపితే తక్షణమే రక్షణ చర్యలు తీసుకుంటాం. మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో 2 శాతాన్ని డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలకు కేటాయిస్తాం. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో 56 డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించేందుకు సినీనటులు కూడా ముందుకు రావాలని, ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో కాగ్నిజెంట్ కార్యకలాపాలు..

(మొదటిపేజీ తరువాయి)

పెట్టేందుకు ముందుకు వస్తున్న సంస్థలకు తమ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆయన అన్నారు.

తమ కార్యకలాపాల విస్తరణలో భాగంగా విశాఖపట్నాన్ని కీలక కేంద్రంగా ఎంచుకున్న కాగ్నిజెంట్ నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "తమ భవిష్యత్తు కార్యకలాపాలకు విశాఖను ప్రధాన కేంద్రంగా ఎంచుకున్న కాగ్నిజెంట్‌కు ధన్యవాదాలు. సన్‌రైజ్ రాష్ట్రానికి స్వాగతం" అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. రాష్ట్ర యువతలో నూతన ఆశలు రేకెత్తిస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపజేసేలా కాపులుప్పాడలో కాగ్నిజెంట్ అత్యాధునిక క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుండటం శుభపరిణామమని మంత్రి లోకేశ్ అన్నారు.

సీఎం చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు కేంద్రంగా, యువతకు ఉపాధి కల్పించే శక్తి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహిస్తూ, మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సానుకూల ఫలితాలు సాధిస్తామన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కాగ్నిజెంట్ రాకతో విశాఖ ఐటీ రంగంలో మరింత అభివృద్ధి చెందుతుందని, స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**కాపులుప్పాడలో కాగ్నిజెంట్ భారీ ఐటీ క్యాంపస్**

విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో 22 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్‌ను మూడు దశల్లో అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 8000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, ద్వితీయ శ్రేణి నగరాల్లో డిజిటల్ నైపుణ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం

# బ్లాక్ బాక్స్ నుండి డేటా సేకరణ

- అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తులో పురోగతి
- బ్లాక్‌బాక్స్‌ల నుంచి డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసిన ఏఏఐబీ
- కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, ఫ్లైట్ డేటా రికార్డర్‌లలోని సమాచారం విశ్లేషణ
- ప్రమాద కారణాలు తేల్చేందుకు డేటా కీలకం

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూన్ 26**

అహ్మదాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో కీలక పురోగతి లభించింది. ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి చెందిన బ్లాక్‌బాక్స్‌లలోని సమాచారాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) విజయవంతంగా డౌన్‌లోడ్ చేసింది. ఈ విషయాన్ని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ డేటా విశ్లేషణ ద్వారా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయడానికి వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో విమానంలోని 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఒక్కరు మినహా మిగిలిన 241 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానం ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అక్కడ కూడా పలువురు మరణించారు. గుజరాత్ ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 270 దాటింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు




చేపట్టేందుకు జూన్ 13న ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అదే రోజున ప్రమాద స్థలంలో విమానం యొక్క పైకప్పు భాగంలో కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్)లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, ఈ బ్లాక్‌బాక్స్‌లను అత్యంత భద్రత నడుమ ఢిల్లీలోని ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు.

పౌర విమానయాన శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జూన్ 24 నుంచి ఏఏఐబీ సాంకేతిక బృందం బ్లాక్‌బాక్స్‌ల నుంచి డేటాను వెలికితీసే ప్రక్రియను ప్రారంభించింది. "విమానం ముందు భాగంలో ఉండే బ్లాక్‌బాక్స్ నుంచి క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్ (సీపీఎం)ను సురక్షితంగా వేరు చేశాం. జూన్ 25న మెమొరీ మాడ్యూల్‌ను విజయవంతంగా యాక్సెస్ చేసి, అందులోని డేటాను ఏఏఐబీ ల్యాబ్‌లో డౌన్‌లోడ్ చేయడం జరిగింది" అని మంత్రిత్వ శాఖ వివరించింది. ప్రస్తుతం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, ఫ్లైట్ డేటా రికార్డర్‌ల లోని సమాచారం విశ్లేషణ కొనసాగుతోందని, ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాద సమయంలో అసలేం జరిగిందో స్పష్టంగా తెలుస్తుందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను గుర్తించేందుకు ఈ విశ్లేషణ ఎంతగానో దోహదపడుతుందని, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని పౌర విమానయాన శాఖ తమ ప్రకటనలో పేర్కొంది.

# తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు.

**45 శాతం వరకు రాయితీలకు ప్రతిపాదనలు**

స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.

**లేపాక్షిలో టెక్నాలజీ స్పేస్ సిటీ**

రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధానత్య ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి.

**తిరుపతిలో మాన్యుఫాక్చరింగ్ స్పేస్ సిటీ**

తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి %-% శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

**గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 శాతం వాటా**

గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ-2023... 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్-2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్-స్పేస్ స్టేషన్, నెక్ట్స్ జెనరేషన్ లాంచ్ వెహికల్ (%చీ+హాం%), శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం వంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది.

# రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్టు

(మొదటిపేజీ తరువాయి)

పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం గోదావరి తీర ప్రాంత అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం, కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న రూ.375 కోట్ల నిధులతో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని గజేంద్ర సింగ్ షెకావత్, పవన్ కల్యాణ్ తిలకించారు. అనంతరం, గోదావరి తీరంలోని రివర్ ఫ్రంట్ వ్యూ పాయింట్ నుంచి అఖండ గోదావరి ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులు వారికి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా పర్యాటకం గణనీయంగా వృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. వీరితో పాటు కూటమి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, గిడ్డి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూడా హాజరయ్యారు. అలాగే, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# నిరంతర 'విద్యుత్' సరఫరాకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

సిపిడిసిఎల్ పరిధిలో విద్యుత్ సరఫరాపై సచివాలయం నుంచి వర్చువల్‌గా విజయానంద్ గురువారం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో ఏవైనా అంతరాయాలు తలెత్తితే తక్షణం స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాల కంటే ఎత్తుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలు, జరుగుతున్నాయని తెలిపారు. స్తంభాల కంటే ఎత్తు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకునేందుకు, విద్యుత్ అంతరాయాలు అరికట్టేందుకు ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే దిశగా యోచిస్తునట్లు తెలిపారు. ప్రతి మండలానికి గ్యాంగ్‌లను ఏర్పాటు చేసి జంపర్లు,హంగింగ్ వైర్లు, లో వోల్టేజ్ సమస్యలను వెంటనే గుర్తించి తక్షణం పరిష్కరించి నిరంతర విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలను గుర్తించేందుకు డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్‌శాఖపై ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేందుకు విద్యుత్ సంస్థలు సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు కూడా తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విద్యుత్ అంతరాయం తలెత్తితే ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతు పనులు జరిగే సందర్భంలో విద్యుత్‌శాఖతో పాటు వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ప్రజలకు సమాచారం అందించాలని చెప్పారు. వర్చువల్‌గా పాల్గన్న సిపిడిసిఎల్ సిఎండి పి పుల్లారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి వ్యవసాయ రంగానికి 1,503 ద్వారా 9 గంటల పాటు నిరవధిక విద్యుత్‌ను అందిస్తునట్లు వివరించారు.

# కూటమి ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లోపించింది

(మొదటిపేజీ తరువాయి)

బాండ్ల విలువ రూ. 9,000 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏపీ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, నోటీసులు కూడా జారీ అయ్యాయని గుర్తుచేశారు. ఈ బాండ్ల ద్వారా సమీకరించిన నిధులను ప్రభుత్వ రెవెన్యూ వ్యయాల కోసం వినియోగిస్తున్నారని స్పష్టమవుతోందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ నిబంధనలను పూర్తిగా విస్మరించి, అపూర్వమైన రీతిలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంఘటిత నిధిని వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిందని జగన్ దుయ్యబట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్వారా డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు జారీ చేసి, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండానే ప్రైవేటు వ్యక్తులు రాష్ట్ర ఖజానా నుంచి నిధులు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు.

ఎన్‌సీడీ బాండ్లకు అదనపు హామీగా, గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,91,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి అయిన ఖనిజ సంపదను కేవలం రూ. 9,000 కోట్ల బాండ్ల కోసం తాకట్టు పెట్టిందని జగన్ విమర్శించారు. రాష్ట్ర సంఘటిత నిధికి ఇలా ప్రైవేటు వ్యక్తులకు అనుమతి ఇవ్వడం, ఇంత భారీ మొత్తంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడం చూస్తుంటే, ఈ బాండ్లు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే రాష్ట్ర అభివృద్ధి రుణాల (ఎస్‌డీఎల్) కంటే ఎక్కువ సురక్షితమైనవిగా భావించాలా? అని వ్యాఖ్యానించారు.

అయినప్పటికీ, ఏపీఎండీసీ బాండ్లను 9.30 శాతం అధిక వడ్డీ రేటుకు జారీ చేశారని, ఇది ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి రుణాలపై ఉన్న వడ్డీ రేటు కంటే 2.60 శాతం ఎక్కువని జగన్ తెలిపారు. ఈ అధిక వడ్డీ రేటు కారణంగా ఏపీఎండీసీపై ఏటా అదనంగా రూ. 235 కోట్ల భారం పడుతుందని, ఈ బాండ్ల కాలపరిమితి పదేళ్లుగా ఉందని తెలిసిందని అన్నారు. ఈ అదనపు భారం వల్ల లబ్ధి పొందింది ఎవరో ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ ఎన్‌సీడీల జారీతో, టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 13 నెలల కాలంలో సమీకరించిన బడ్జెట్, ఆఫ్-బడ్జెట్ రుణాలు, గత ప్రభుత్వం ఐదేళ్లలో తీసుకున్న రుణాల్లో 50 శాతానికి పైగా ఉన్నాయని జగన్ ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ప్రభుత్వ రుణాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, పారదర్శకత పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## ఇరాన్ కర్మ ఫలితం అనుభవిస్తోందా....



16 ఏళ్ల అత్యాచార బాధితురాలి శాపమే ఇరాన్‌ని పట్టిపీడిస్తోందా? సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఎంత వరకూ కరెక్ట్? శాపాలు తగులుతాయా అసలు? భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన కర్మ ఫలం అంటే ఇదేనా?16 ఏళ్ల అతేఫా సహాలేహ్‌కి ఇరాన్ కోర్టు ఉరిశిక్ష విధించింది. అందరూ చూస్తుండగా బాలికను బహిరంగంగా ఉరితీశారు. ఆమె తప్పు చేయలేదు..పైగా బాధితురాలు. అత్యంత పాశవికంగా అత్యాచారానికి గురైంది. ఆమెకు న్యాయం చేయాల్సిందిపోయి ఉరితీశారు. ఈ ఘటనతో ఇరాన్ దేశం మొత్తం అట్టుడికింది.. ఇంత దారుణమా అని ప్రపంచ దేశాలన్ని బాలికకు మద్దతుగా గొంతెత్తాయి...రెండు దశాబ్దాల క్రితం ఇరాన్ న్యాయస్థానం అమలు చేసిన ఉరిశిక్ష సంచలనం రేపింది. మళ్లీ ఇప్పుడు ఆ విషయాన్ని మరోసారి గుర్తుచేసుకుంటున్నారు నెటిజన్లు...నిండు సభలో ద్రౌపదిని అవమానించినందుకు ప్రతిగా కురుక్షేత్ర సంగ్రామం జరిగింది. మహిళను అవమానించిన వారు మాత్రమే కాదు చూస్తూ ఊరుకున్నవారు కూడా అంతమైపోయారు. మాయావిగా వచ్చి సీతాదేవిని ఎత్తుకెళ్లిన రావణుడికి, లంకేయులకు ఎలాంటి గతి పట్టిందో రామాయణంలో ఉంది. ఇప్పుడు ఆ బాలికకు జరిగిన అన్యాయమే..ఇరాన్‌ను శాపమై పట్టిపీడిస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఆ బాలికకు చేసిన అన్యాయానికి ఇన్నేళ్ల తర్వాత తగిన మూల్యం చెల్లించుకుంటోంది. ఇజ్రాయెల్ దాడులతో వందలమంది ఇరానియన్ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారంటే ఆ 16 ఏళ్ల బాలిక శాపమేనా అని సోషల్ మీడియాలో డిస్కషన్ జరుగుతోంది. 2004లో జరిగిన ఈ సంఘటన తర్వాత నుంచి ఇరాన్ ప్రజలకు కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ప్రస్తుత పరిస్థితి కూడా ఈ కోవకే చెందుతుందని ఆనాడు జరిగిన సంఘటనను మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. ఇరాన్ లో నేకా నగరానికి చెందిన అతేఫా సహాలేహ్‌కి పవిత్రతకు వ్యతిరేకంగా నేరం చేసిందంటూ మరణశిక్ష విధించారు. వాస్తవానికి ఇతర దేశాల్లో అత్యాచారానికి గురైతే బాధితురాలిగా పరిగణిస్తారు. కానీ ముస్లిం దేశం అయిన ఇరాన్ లో కన్యత్వాన్ని కోల్పోయినందుకు ఆమె దోషిగా నిలబడాల్సి వచ్చింది. కనీసం ఆమె ఆవేదన ఏంటో చెప్పుకునే అవకాశం కల్పించకుండానే నేరస్థురాలిగా తీర్మానించారు. అప్పటికీ ఆమె హిజాబ్ తొలగించి తన బాధను చెప్పుకునే ప్రయత్నం చేసింది కానీ దాన్ని కూడా తప్పుగా పరిగణించింది న్యాయస్థానం. ఉరిశిక్ష విధించడమే కాదు బహిరంగంగా అమలుపర్చారు. అతేఫా సహాలేహ్ చిన్నప్పుడే తల్లిదండ్రులను ఓ ప్రమాదంలో కోల్పోయింది. సోదరుడు నదిలో పడి చనిపోయాడు. అమ్మమ్మ తాతయ్య దగ్గర పెరిగింది అతేఫా. కుటుంబ సభ్యులంతా కూలికోసం ఇంటికి దూరంగా వెళ్లాల్సి వచ్చేది. ఇంట్లో ఒంటరిగా ఉండేది 15 ఏళ్ల అతేఫా. ఇది గమనించాడు పక్కింట్లో ఉన్న 51ఏళ్ల అలీ. ఒంటరిగా ఉన్న ఆమెను అత్యాచారం చేయడమే కాదు ఈ విషయం ఎవరితో అయినా చెబితే చంపేస్తానని బెదిరించి వందలసార్లు శారీరికంగా హింసించాడు.

ఆ బాధను భరించ లేకపోయిన అతేఫా పోలీసులను ఆశ్రయించింది. ఇదే ఆమెకు శాపమైంది. కన్యత్వాన్ని పోగొట్టుకున్న మహిళ..షరియా చట్టం ప్రకారం బాధితురాలు కాదు నేరస్తురాలు. ఈ నేరం కిందే ఆమెను జైల్లో పెట్టారు. అక్కడ కూడా లైంగిక వేధింపులకు గురైంది అతేఫా సహాలేహ్. ఈ విషయం న్యాయస్థానం వరకూ చేరింది కానీ ఆమెకు న్యాయం జరగలేదు సరికదా కన్యత్వాన్ని కోల్పోయిన నేరం కింద ఉరితీశారు. అతేఫా సహాలేహ్ ని ఉరితీసేనాటికి ఆమె వయసు 22 ఏళ్లని , వ్యభిచార నేరానికి పాల్పడిందని కోర్టు చెప్పింది. కానీ ఆమె వయసు 16 సంవత్సరాలు అని కొందరి వాదన. ఇరానియన్ చట్టాల ప్రకారం 18 సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్నవారిని ఉరితీయకూడదు. అతేఫా సహాలేహ్ విషాద గాధను ఓ వ్యక్తి ఎక్స్ లో పోస్ట్ చేశాడు. అతేఫాను ఉరితీసినప్పటి నుంచీ ఇరాన్ ప్రజలకు శాంతి లేదని పోస్ట్ లో పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇరాన్ లో పరిస్థితికి కూడా ఆ బాలిక శాపమే కారణం అనే చర్చ జరుగుతోంది. అతేఫా కథ విన్నవారంతా ఇదేం న్యాయం? ఇదెక్కడి చట్టం? ఇంత అన్యాయమా? ఆమె శాపం తగిలింది అనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదంటున్నారు. శాపాలు, పాపాలు తగలడంలో వాస్తవం ఎంత అంటే ప్రూవ్ చేసే సాక్ష్యాలు లేకపోవచ్చేమో..కానీ చేసిన కర్మకు తగిన ఫలితం అనుభవించక తప్పదని భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. మరోవైపు శాంతి పరిస్థితులు ఏర్పడినందుకు ఇరాన్ మాత్రం అణ్వాయుధాల ప్రస్తావనే చేయొద్దని అమెరికా హెచ్చరించింది. ఇదే విషయాన్ని ట్రంప్ ప్రకటించారు. అయితే ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయలేదనే డోనాల్డ్ ట్రంప్ వాదనను ఇరాన్ అణుశక్తి సంస్థ తోసిపుచ్చింది. ఇరాన్ అణు కార్యక్రమం ఎటువంటి అడ్డంకులు లేకుండా తిరిగి ప్రారంభమవుతుందని, యురేనియం సుసంపన్నతను తిరిగి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఈ యుద్ధ వాతావరణంతో ఇరు దేశాలు భారీగానే నష్టపోయాయి.

24 మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోగా వెయ్యిమందికిపైగా గాయాలు పాలయ్యారు. ఆస్తినష్టం సరేసరి. 974 మంది ఇరానియన్లు మృతి చెందగా.. మూడు వేలకుపైగా ప్రజలు గాయపడ్డార. భారీగా ఆస్తులు ధ్వంసం అయ్యాయి. వీటికి తోడు వేల మంది విదేశీయులు అక్కడి నుంచి తరలిపోయారు. ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య పరిస్థితులు చక్కబడటంతో చాలా దేశాలు తమ గగన తలాలను తెరుస్తున్నాయి. గల్ఫ్ దేశాలన్నీ మంగళవారం ఉదయానికి సాధారణ విమాన సేవలు పునరుద్ధరించాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత, ఇజ్రాయెల్ రక్షణ దళం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు కార్యాల యా లపై విధించిన ఆంక్షలు ఎత్తివేసింది. ఇరాన్ కూడా తమ గగనతలాన్ని తిరిగి తెరిచింది. ఫ్లైట్-ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌రాడార్ 24 ప్రకారం విమానాలను అనుమతిస్తున్నారు.

# పవన్ 2.0 ఎలా ఉంటుంది

నెల్లూరు - సూర్య వాస్తవం, జూన్ 26

ఆంధ్రప్రదేశ్‌లో పొలిటికల్ హీట్ మళ్లీ పొగలు సెగలుగక్కుతోందా అంటే?.. పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనకు తొలి అడుగు సభ జరిగింది. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగం చుట్టూ ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. తేడా చేస్తే? తొక్కి నార తీస్తామన్న డిప్యూటీ సీఎం మాటల్ని గుర్తు చేస్తూ?. పవన్ మళ్ళీ అఫెన్సివ్ మోడ్‌లోకి వచ్చారా అంటూ చర్చించుకుంటున్నాయి రాజకీయవర్గాలు. వైసీపీ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారాయన. పోలీసులపై ఒత్తిడి తెస్తోందని, ఇలాంటి పరిస్థితిని సహించే ప్రసక్తే లేదని క్లారిటీగా చెప్పేశారు పవన్. గొంతులు కోస్తాం? అన్న బెదిరింపులు పిచ్చి ధోరణి అంటూ తీవ్రంగా స్పందించారాయన. అలాంటి అసాంఘిక వ్యాఖ్యలకు భయపడేది లేదని, శాంతిభద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. ఇప్పుడీ వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తున్న విశ్లేషకులు..ఏడాది తర్వాత పవన్ తీరు మారిందని చెప్పుకొస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా?. పాలన మీద, షూటింగ్స్‌పై దృష్టి పెట్టిన డిప్యూటీ సీఎం? ఇకనుంచి రాజకీయంగా విపక్షం మీద విరుచుకుపడేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని అంటున్నారు. సుపరిపాలనలో ఈ దిశగా సంకేతాలిచ్చినట్టు అంచనా వేస్తున్నారు పరిశీలకులు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళడమే కాకుండా? వైసీపీ ఆరోపణలకు దీటైన కౌంటర్స్ ఇచ్చే దిశగా



పవన్ వ్యూహం సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తోందని అంటున్నారు. సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గమనిస్తే? ఈ విషయం క్లియర్‌గా అర్థమవుతోందని అంటున్నారు.పవన్ వ్యాఖ్యల ప్రకారం? గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు, అవినీతి వ్యవహారాలను విస్తృతంగా ప్రస్తావించి ఇప్పుడు ప్రజలకు వివరించాల్సిన సమయం వచ్చింది. ఇక సైలెంట్‌గా ఉంటే లాభం లేదని, వైసీపీ తిమ్మిని బమ్మిని చేసే ప్రయత్నంలో ఉందని భావిస్తున్నారట పవన్. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం, నిజాలను ప్రజల ముందుంచడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పవన్ అభిప్రాయపడుతున్నట్టు చెప్పుకుంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఓవైపు పరిపాలన విషయంలో వేగంగా అడుగులు వేస్తుంటే?.దానికి తోడుగా పవన్ కూడా రాజకీయంగా వ్యూహాత్మక దూకుడు పెంచాలని నిర్ణయించుకున్నట్లు అంచనా వేస్తున్నారు పొలిటికల్ పండిట్స్. ప్రజా వేదికలపై ప్రభుత్వ ప్రతినిధిగా మాట్లాడుతూ? ఆల్ రౌండర్ పాత్ర పోషించేందుకు పవన్‌కళ్యాణ్ సిద్ధమైనట్టు చెప్పుకుంటున్నారు. ప్రజలకు మంచి చేయాలంటే? నిజాలను చెప్పాలి, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు బహిర్గతం చేయాలన్నది డిప్యూటీ సీఎం ప్లాన్ అట. వాస్తవాల మీద నిర్మితమైన పాలన జరిగితేనే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని సభలో అన్నారు పవన్ కళ్యాణ్. ఈ మాటలు కేవలం ఆయన వైఖరిని తెలియజేయడమే కాకుండా, ప్రతిపక్షాలపై స్పందించే కొత్త దిశను సూచిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అటు వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన రకరకాల అవకతవకలపై దర్యాప్తు వేగం పెరుగుతోంది. వాటి సారాంశాన్ని రాజకీయ పరంగా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యతను పవన్ స్వయంగా తీసుకుంటున్నట్లు కనిపిస్తోందని అంటున్నారు. ఇందులో భాగంగా? రాబోయే రోజుల్లో ప్రెస్‌మీట్లు, పబ్లిక్ మీటింగ్స్ పెట్టే అవకాశం ఉందని అంటున్నారు. ఈ దిశగా జనసేన కార్యకర్తలకు కూడా సందేశాలు వెళ్ళబోతున్నాయట. మొత్తంగా సుపరిపాలన సభలో? పవన్ తన కొత్త రోల్ గురించి క్లియర్‌గా చెప్పినట్టే కనిపిస్తోందని అంటున్నారు పొలిటికల్ పరిశీలకులు.

# జగన్ పర్యటనల్లో ఏం జరుగుతోంది...

గుంటూరు - సూర్య వాస్తవం, జూన్ 26

జగన్ పర్యటనలో ఇద్దరు కాదు ముగ్గురు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి కొద్ది రోజుల కిందట పల్నాడు జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఓ వైసిపి నేత విగ్రహ ఆవిష్కరణకు గాను ఆయన పోలీస్ ఆంక్షలు నడుమ తాడేపల్లి నుంచి బయలుదేరారు. కానీ భారీ కాన్వాయ్ తో పాటు భారీ జన సమీకరణ నడుమ జగన్ పర్యటన సాగింది. ఈ క్రమంలో జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని సింగయ్య అనే వృద్ధుడు చనిపోయాడు. మరో వ్యక్తి అపస్మారక స్థితికి చేరుకొని.. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తాజాగా మూడో మృతి వెలుగులోకి వచ్చింది. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన యువకుడిని ఆసుపత్రికి తరలించే క్రమంలో అంబులెన్స్ గంటసేపు జగన్ పర్యటనలో ఆగిపోవడంతో అతను చనిపోయాడు.

తాజాగా ఆ యువకుడి తండ్రి విలపిస్తూ చెప్పిన మాటలు ఓ వీడియోలో వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ర్యాలీ సమయంలో అంబులెన్స్ కు దారి ఇచ్చి ఉంటే తమ కుమారుడి ప్రాణాలు దక్కేవని మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ముప్పాళ్ళకు చెందిన మధు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సత్తెనపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అతనికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో గుంటూరు తరలిస్తున్న సమయంలో జగన్ పర్యటనలో చిక్కుకున్నారు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడిరది. దాదాపు గంటసేపు అంబులెన్స్ ట్రాఫిక్ లో ఇరుక్కుంది. తరువాతే మధును గుంటూరుకు తరలించారు.ఈనెల 19న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధు మృతి చెందాడు. అయితే సకాలంలో ఆసుపత్రిలో చేర్పించకపోవడం వల్లే ఆయన మృతి చెందారని వైద్యులు చెబుతున్నారు. దీంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. జగన్ సత్తెనపల్లి ర్యాలీలో పాల్గొన్న జయవర్ధన్ రెడ్డి అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. మరోవైపు సింగయ్య సైతం జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు మధు సైతం జగన్ కాన్వాయ్ వల్లే చనిపోయాడని తెలియడం ఆందోళన కలిగిస్తోంది. కాగా బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. ముగ్గురు ప్రాణాలను బలిగొన్నారని జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



### వరుస వివాదాలు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌పీసీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఇటీవలి పల్నాడు పర్యటనపై వివాదం కొనసాగుతోంది. మొదట పర్యటనకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. తర్వాత ఆంక్షలతో కూడిన అనుమతి ఇచ్చారు. అయితే ఈ పర్యటనలో ఓ యువకుడు రప్ప.. రప్ప నరుకుతా అని ప్లకార్డు ప్రదర్శించాడు. దానిపై అధికార, విపక్ష పార్టీల మధ్య రచ్చ జరుగుతుండగానే ఓ వృద్ధుడు కాన్వాయ్ కారుకింద పడి మరణించడం.. తర్వాత వృద్ధుడు పడిరది జగన్ కారే అని వీడియోలు బయటకు రావడం వివాదాస్పదమైంది. ఈ ఘటనకు సంబంధించి జగన్‌పై ఏపీ పోలీసులు ఏ2గా పేర్కొనడం రాజకీయ, న్యాయ చర్చలకు దారితీసింది.జగన్ కాన్వాయ్ కింద వృద్ధుడు పడి మరణించడం ద్వారా జగన్‌మోహన్ రెడ్డి కాన్వాయ్‌పై ఆరోపణలు రావడం జరిగింది. న్యాయపరంగా, ఒక నాయకుడు తన కాన్వాయ్‌లోని వాహనాల చర్యలకు ఎంతవరకు బాధ్యత వహించాలి? ఈ సంఘటనలో జగన్‌ను నిందితుడిగా పేర్కొనడం వెనుక ఉన్న కారణాలు ఏమిటి? ఈ ప్రశ్నలు నీతి, నిర్లక్ష్యం, మరియు బాధ్యతల సమస్యలను లేవనెత్తుతున్నాయి. న్యాయస్థానం ఈ కేసును ఎలా విచారిస్తుందనేది భవిష్యత్తులో రాజకీయ నాయకుల బాధ్యతను నిర్ణయించే కీలక అంశంగా మారవచ్చు.ఈ ప్రమాదంలో భిన్న కోణాలు ఉన్నాయి. కారు నడిపింది ప్రభుత్వ డ్రైవర్ కాబట్టి అతనిపై కేసు పెట్టాలి కానీ, జగన్‌పై కేసు ఎలా పెడతారనివైసీపీ ప్రశ్నిస్తోంది. అదే సమయంలో భద్రత విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, జగన్ టూర్‌కు ఆంక్షలు విధించడం కూడా ఇందుకు కారణమని పేర్కొంటున్నారు. అయితే ఆంక్షలు విధించినప్పుడు వాటిని పాటించకుండా.. అతిక్రమించడమే కాకుండా ప్రమాదానికి కారణం కావడం నేరమే కదా అని అధికార కూటమి నేతలు పేర్కొంటున్నారు. ఇక రోప్ పార్టీ విషయానికి వస్తే.. జగన్ ఎక్కడ పడితే అక్కడ ఆగడం, పర్యటన షెడ్యూల్‌లో లేకపోవడం కూడా రోప్ పార్టీ పోలీసులకు ఇబ్బందిగా మారింది.ఇక వైపీపీ నేతలు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ఘటనలను కూడా ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు దెందలూరులో నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగి 8 మంది మరణించారు. కానీ, పోలీసులు నాడు టీడీపీ నేతలపై కేసు పెట్టారు. చంద్రబాబుపై కాదు. ఇదే అంశం ప్రస్తావిస్తు న్నారు. అయితే ఘటన స్థలంలో చంద్రబాబు ఉన్నా.. ప్రత్యక్షం గా ఆయన కారణం కాలేదు. కానీ, ఇక్కడ జగన్ కారులో ఉండడం, ఆంక్షలు పాటించకపోవడంతో పోలీసులు కేసు పెట్టారు.

### రాజకీయ నాయకుల బాధ్యతలు..

రాజకీయ నాయకులు తమ పర్యటనల సమయంలో భద్రతా ఏర్పాట్లను ఎంతవరకు పర్యవేక్షించాలి? కాన్వాయ్‌లోని డ్రైవర్లు, భద్రతా సిబ్బంది చర్యలకు నాయకుడు బాధ్యత వహించాలా? ఈ ఘటన రాజకీయ కార్యకలాపాల సమయంలో భద్రతా ప్రమాణాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. గతంలో ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భాలను పరిశీలిస్తే, నాయకులపై నేరపరమైన ఆరోపణలు చేయడం అరుదైనప్పటికీ, ఈ కేసు ఒక కొత్త దృష్టాంతాన్ని సృష్టించవచ్చు.ఈ ఘటన రాజకీయంగా వైఎస్సార్‌సీపీ, జగన్‌మోహన్ రెడ్డి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుంది? ప్రతిపక్ష పార్టీలు ఈ ఘటనను రాజకీయంగా ఉపయో గించుకునే అవకాశం ఉందా? ప్రజల దృష్టిలో ఈ ఘటన నాయకుల బాధ్యతాయుతమైన ప్రవర్తనపై కొత్త చర్చను రేకెత్తిస్తుంది. సోషల్ మీడియా వేదికలలో ఈ ఘటనపై వస్తున్న స్పందనలు రాజకీయ నాయకులు తమ కార్యకలాపాల్లో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి.ఈ ఘటన రాజకీయ నాయకులు తమ కాన్వాయ్‌లు, భద్రతా ఏర్పాట్లపై మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. న్యాయపరమైన దృక్కోణంలో ఈ కేసు నాయకుల జవాబుదారీతనం గురించి కొత్త ఆలోచనలను రేకెత్తిస్తుంది. అదే సమయంలో, రాజకీయంగా ఈ ఘటన వైసీపీ ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

# ఇద్దరి కన్నా తక్కువ పిల్లలుంటే అనర్హత

## - ఏపీలో జనాలు పెంచే కసరత్తు

తిరుపతి-సూర్య వాస్తవం, జూన్ 26

రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై పదేపదే హెచ్చరికలు జారీ చేస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో జనాభా ఆశించిన స్థాయిలో పెరగడం లేదని.. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ప్రమాదం తప్పదని ఆయన హెచ్చరిస్తున్నారు. తాజాగా తొలి వెలుగు సభలో సైతం దీనిపై గట్టిగానే హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ మాదిరిగా ఏపీలో సైతం జనాభా పెరగాల్సిందేనని తేల్చి చెప్పారు. దీనికోసం గట్టిగానే కృషి చేస్తామని అన్నారు. అందులో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉంటేనే పోటీకి అర్హత విషయాన్ని ప్రస్తావించారు. జనాభా పెరుగుదలపై చంద్రబాబు మాట్లాడడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల పలు వేదికలపై చంద్రబాబు ఇదే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో చంద్రబాబు దూరదృష్టితో ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని అర్థమవుతోంది. గతంలో ఇద్దరు హద్దు.. ఒకరు ముద్దు అన్న నినాదంతో జనాభా నియంత్రణ సాగింది. ఇద్దరికంటే ఎక్కువగా పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లోపోటీకి అనర్హులని తేల్చారు కూడా. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. జనాభా ఎక్కువగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా జనాభా నియంత్రణ కావడంతో పిల్లలు యువత సంఖ్య తగ్గుముఖం పట్టింది. నడివయస్కులతో పాటు వృద్ధుల సంఖ్య పెరిగింది. దీంతో ఉద్యోగ ఉపాధి మార్గాలు తగ్గుముఖం పట్టాయి. వాటి ప్రభావం అభివృద్ధి పై పడిరది. అందుకే ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు పిల్లలను కనాలని పిలుపునివ్వడం కూడా ఆశ్చర్యం వేసింది. అయితే జనాభా పెరుగుదలతో అభివృద్ధి ముడిపడి ఉన్నందున సీఎం హోదాలో ఆయన ఈ వ్యాఖ్యలు తరచూ చేస్తున్నారు.ఉత్తరాది రాష్ట్రాల్కెన బీహార ఉత్తరప్రదేశ్లో జనాభా సంఖ్య అధిక సంఖ్యలో ఉంది. అక్కడ ఉద్యోగంతో పాటు ఉపాధి మార్గాలు కూడా పెరిగాయి. ప్రజల తలసరి ఆదాయం పెరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రాజ్యాంగబద్ధ నిధులు కూడా అధికంగా ఆ రాష్ట్రాలకు వస్తున్నాయి. ఒక కుటుంబ ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని తలసరి ఆదాయాన్ని లెక్కిస్తారు. అయితే ఈ విషయంలో ఆ రెండు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. అందుకే చంద్రబాబు పదేపదే ఆ రెండు రాష్ట్రాల ప్రస్తావన తీసుకొస్తున్నారు. వీలైనంత మందిని ఎక్కువగా కనాలని సూచిస్తుండడం విశేషం.మరోవైపు జనాభా పెరుగుదల కోసం ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా పరిగణించేవారు. అయితే ఇప్పుడు జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకుగాను ఏపీ ప్రభుత్వం ఆ నిబంధనను తొలగించింది. దీనికి సంబంధించిన చట్ట సవరణ బిల్లును కూడా ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఈ నిబంధనను తీసుకొచ్చారు. అయితే సంతానోత్పత్తి రేటు తగ్గడం, వృద్ధుల సంఖ్య



పెరగడం వంటి కారణాలవల్ల ఏపీ ప్రభుత్వం ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. 2001లో ఏపీలో సంతాన ఉత్పత్తి సామర్థ్యం రేటు 2.6శాతంగా ఉంది. ప్రస్తుతం అది 1.5 శాతానికి తగ్గిపోయింది. అందుకే చంద్రబాబు పదేపదే ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఏపీలో జనాభా పెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు, ప్రోత్సాహకాలు పెడుతున్నారు.

# రైతు కష్టం నేల పాలు

- పతనమైన టమోటా ధర
- గిట్టుబాటు ధర లేక కుదేలవుతున్న రైతన్న
- అప్పుల పాలవుతున్న అన్నదాత

**చిత్తూరు -సూర్య వాస్తవం, జూన్ 26:**
ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందని రైతులు కొందరు.అదేపంట చేతికందినా సరైన గిట్టుబాటు ధరలేక నష్టాలు పాలవుతున్న రైతులు మరి కొందరు ఇదిలా ఉంటే పంట, ధర, రెండూ ఉన్నా ప్రకృతి వైపరీత్యాల బారిన పడి చేతికందిన కూడు నోటికందక అన్నదాత అప్పులు పాలవుతున్న వైనం మన రైతులది.చిత్తూరు జిల్లాలో రైతులు ప్రధానంగా ఏడాదికి నాలుగు సార్లు టమేటా, బీన్స్, బెండ, వంకాయ, బీరకాయ, తదితర ఉద్యాన పంటలను పండించడానికి ఆసక్తి చూపుతారు. ఖరీఫ్ రబీ సీజన్లో ఈ పంటలపై ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించకుండా ఉంటే రైతులకు మంచి ధరల పెంచి వారి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. కానీ రైతు ఒకసారి తన పొలంలో ఉద్యాన పంటలు వేయడానికి సిద్ధమైతే అందుకు కావలసిన విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చుతో రైతుకు తడిసి మోపెడవుతుంది. అయినా తన ఆశలను చిగురింప చేసుకుంటూ పంటలు వేయడం రైతు మానడు. తనకు నష్టాలు వచ్చినా లాభాలు వచ్చినా ప్రజలకు ఆహారాన్ని అందించేందుకే సన్నద్ధమవుతాడు. ఇదిలా ఉంటే ఈ సీజన్లో టమాటా పంట రైతుకు చుక్కలు చూపిస్తోంది గత ఆరు నెలలుగా స్థిరమైన ధరలు దొరక్క రైతు కుదేలవుతున్నాడు. ఉదాహరణకు ఒక ఎకరాకు ఉద్యాన పంటలు వేయడానికి రైతుకు లక్ష నుంచి లక్షన్నర ఖర్చు అవుతుంది. కానీ ప్రస్తుత పరిస్థితులలో రైతు పండించే భూమిలో సారవంతమైన నేల ఎప్పుడో నిస్సారమైపోవడంతో దాని భారీ నుంచి పంటను కాపాడుకోవడానికి రైతు అష్ట కష్టాలు పడుతూ అప్పుల పాలవుతున్నాడు.

గతంలో ఇలాంటి ఉద్యాన పంటలు పండించడానికి సాంప్రదాయ సేంద్రియ ఎరువుల వాడకంతో రైతు తగిన గిట్టుబాటు ధర నాణ్యమైన దిగుబడిని సాధిస్తూ లాభాల బాట పట్టేవారు. కానీ ప్రస్తుతం అంచనాలకు మించి ఉద్యాన పంటలు వేయడంలో యాజమాన్య పద్ధతులు పాటించకుండా ఇష్టారీతిగా పంటలను పండించడం, తమ గ్రామంలో ఒక రైతు టమాటా పండు వేసాడంటే మరో రైతు కూడా అదే పంటను వేయడంతో రైతులు మధ్య పోటాపోటీ పెరిగి డిమాండ్ తగ్గిపోతోంది. ఇలా జరగడం ఏటేటా ఆనవాయితీగా మారిపోయింది. దీంతో రైతులు ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే లాభాల మాట దేవుడెరుగు కనీసం పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందడం లేదని వాపోతున్నారు. ఎరువులు, విత్తనాలు, కూలీలు, యాజమాన్య పద్ధతులపై పెట్టే




పెట్టుబడి తిరిగి రాబట్టుకోలేకపోతున్నామని రైతులు చెబుతున్నారు. దీనికి తోడు నకిలీ విత్తనాల మాఫియా చిత్తూరు జిల్లా లో అత్యధికంగా రైతులను ముంచి వేస్తోంది. పంట ఏపుగా పెరిగిన చీడపీడలు ఎక్కువగా రావడం, దాన్ని నివారించడానికి అధిక ధరలు వెచ్చించి మందులు కొట్టడం రైతులకు పరిపాటిగా మారిపోయింది.

అయితే ఇవన్నీ తట్టుకుని చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో టమాట పంట వేల హెక్టర్లలో పండిస్తారు. మదనపల్లి, వికోట, కుప్పం ప్రాంతాల నుంచి టమోటా ను అత్యధికంగా అటు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లో అత్యధిక స్థాయిలో ఈ రెండు జిల్లాల నుంచి ఉద్యాన పంటలు ఎక్కువగా ఎగుమతి అవుతాయి అనడంలో అతిశయోక్తి లేదు. కానీ ఇంత చేసిన రైతుకు లాభాలు రాకపోగా పంటను మండేలా దాకా తీసుకెళ్లి గిట్టుబాటు ధర లేక అక్కడే పారవేసే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో రైతులు దిక్కుతోచక పెట్టిన పెట్టుబడి చేతికి రాక అప్పుల పాలవుతూ దిగాలుగా ప్రభుత్వ ఆసరా కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఉద్యాన పంటలకు ధరలు లేనప్పుడు వాటికి ప్రత్యామ్నాయంగా ఏం చేయాలో రైతులకు స్పష్టంగా తెలియజేస్తోంది. ధర లేనప్పుడు వాటిని శీతలీకరణ కేంద్రాలలో నిల్వ ఉంచి ధరలు ఉన్నప్పుడు అమ్ముకోవచ్చని ప్రభుత్వం, అధికారులు రైతులకు పదేపదే తెలియజేస్తున్నారు. అంతేకాదు రబీ, ఖరీఫ్ సీజన్లో ధరలు లేకనో లేదా ప్రకృతి వైపరీత్యాల ద్వారానో పంటలు నష్టపోయిన రైతులకు కనీస మద్దతు ధరను అందించి ఆదుకుంటోంది.

ఈ అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా కొద్దిపాటి రైతులు మాత్రమే సద్వినియోగం చేసుకుంటున్నారు.కానీ మిగిలిన రైతులు ఇవేవీ చెవికెక్కించుకోకుండా మండీల దాకా తీసుకెళ్లిన టమోటాలకు ధర లేదంటే వాటిని అక్కడే నేలపై పారబోసి ఉత్త చేతులతో వెనుతిరగడం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి వాటిపై దృష్టి సారించి నియోజకవర్గానికొక శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అందులో ఈ ఉద్యాన పంటలను నిల్వ ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కానీ ఇది ఎంతవరకు అమలు అవుతుందో వేచి చూడాల్సిందే.



గత మూడు నెలలుగా రైతుల దగ్గర టమాటా పంటను కొనుగోలు చేసినా ధరలు లేక రవాణా ఖర్చులు కూడా రాకపోవడంతో టమోటాలను రైతులు మండీల వద్ద పారబోస్తున్నారు. ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలి..
- మణి మండీ నిర్వాహకులు కనుమల దొడ్డి



**ఎకరా పొలంలో టమోటా వేశాను. గత కొద్ది రోజులుగా ధరలు లేకపోవడంతో పంటను ఆవులకు మేతగా వేసేశాను. కానీ ఇప్పుడు మళ్లీ కొద్దిగా ధర పెరగడంతో మండీలకు తీసుకొచ్చాను. కూలీల, రవాణా ఖర్చులు పోగా గిట్టుబాటు దర దొరకడం లేదు**
- రామరాజు టమాటా రైతు ..

## జిల్లా మినరల్ ఫండ్స్ పనులను వేగవంతం చేయండి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 26 :** జిల్లా మినరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మినరల్ ఫండ్స్కు సంబంధించిన యాజమాన్య కమిటీ సమావేశాన్ని కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మినరల్ ఫండ్స్ కు సంబంధించి 2024-25 లో 116 పనులను 11 కోట్ల 72 లక్షల రూపాయలతో మంజూరు చేయడం జరగగా, ఇప్పటివరకు 10 పనులు పూర్తి చేశారని మిగిలిన 106 పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే అత్యధిక ప్రాధాన్యత కింద 4 కోట్ల రూపాయలతో 27 పనుల కోసం ప్రతిపాదనలు రావడం జరిగిందని, చెక్ లిస్ట్ ప్రకారం సంబంధిత పనులకు సంబంధించిన నివేదికలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. ఇతర ప్రాధాన్యతల కింద 65 కోట్ల రూపాయలతో 61 పనులకు ప్రతిపాదనలు రావడం జరిగిందన్నారు. అత్యధిక ప్రాధాన్యత పనులకు అనుమతులు మంజూరు చేసిన తర్వాత ఇతర ప్రాధాన్యత పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతి రూపాయి ఖర్చుని మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కింద మంజూరైన పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గతంలో మంజూరైన పనులకు సంబంధించి మొదలుపెట్టని పనులను క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులు తనిఖీ చేసి ఆ పనులు చేపట్టాలో లేదో అనేది ప్రతిపాదనలు చేయాలని, వారం రోజుల్లోపు తనిఖీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో గనుల శాఖ ఏజి ఆదినారాయణ, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవం



**ఆదోని - సూర్య వాస్తవం. జూన్ 26:** ఆదోని పట్టణంలోని ఏపీడబ్ల్యూజేఎఫ్ పట్టణ గౌరవ అధ్యక్ష, అధ్యక్షుడు నాగరాజు, బసవరాజు ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శిగా గురువారం ఏకగ్రీవం జరిగింది. ఈ మేరకు స్థానిక కార్యాలయంలో ఏపీ డబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శిగా చంద్ర మోహన్ ను కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంతకు ముందు మునెప్ప ప్రజాశక్తి విలేకరి ఈ స్థానంలో ఉండగా అనివారణ కారణాలవల్ల ఆయన తప్పుకున్నారు. దీంతో చంద్రమోహన్ ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవిని ఇచ్చినందుకు తన బాధ్యతగా జర్నలిస్టు సమస్యలపై పోరాడతానని, అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని తెలియజేశారు. సమావేశంలో ఉపాధ్యక్షులు ఉరుకుందప్ప, విజయ్, కార్యవర్గ సభ్యులు బీమా, రమేష్ రెడ్డి, తిమ్మప్ప, రఘునాథ్ రెడ్డి, చంద్ర, వీరేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

# మినరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్.వి,

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 26 :**
జిల్లా మినరల్ ఫండ్స్ కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్కు సంబంధించిన మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్కు సంబంధించి 2024-25 లో 116 పనులను 11 కోట్ల 72 లక్షల రూపాయలతో మంజూరు చేయడం జరగగా, ఇప్పటి వరకు 10 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 106 పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే



అత్యధిక ప్రాధాన్యత కింద 4 కోట్ల రూపాయలతో 27 పనుల కోసం ప్రతిపాదనలు రావడం జరిగిందని, చెక్ లిస్ట్ ప్రకారం సంబంధిత పనులకు సంబంధించిన నివేదికలను ఆయా శాఖల అధికారులు అందజేయాలన్నారు. ఇతర ప్రాధాన్యతల కింద 65 కోట్ల రూపాయలతో 61 పనులకు ప్రతిపాదనలు రావడం జరిగిందన్నారు. అత్యధిక ప్రాధాన్యత పనులకు అనుమతులు మంజూరు చేసిన తర్వాత ఇతర ప్రాధాన్యత పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతి రూపాయి ఖర్చుని మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కింద మంజూరైన పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంతకుముందు మంజూరైన పనులకు సంబంధించి మొదలుపెట్టని పనులను క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులు తనిఖీ చేసి ఆ పనులు చేపట్టాలో లేదో అనేది ప్రతిపాదనలు చేయాలని, వారం రోజుల్లోపు తనిఖీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో మైన్స్ ఏజి ఆదినారాయణ, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


## 60 ఏళ్ల జక్కమ్మకు అరుదైన శస్త్ర చికిత్స



**పామిడి -సూర్యవాస్తవం, జూన్ 26:** పామిడి మండలం, కొండాపురం గ్రామానికి చెందిన అరవై ఏళ్ల జమ్మక్క పుట్టుకతో హెర్నియ గడ్డతో బాధ పడుతున్నారు. ఈ సమస్య పై పామిడి ప్రభుత్వ అస్పత్రి శస్త్రచికత్స నిపుణులు డాక్టర్ కమలాధర్ ను సంప్రదించగా, అయన అస్పత్రి లో ఉన్న మెరుగైన సదుపాయాలతో అస్పత్రి ప్రధాన పర్యవేక్షకులు డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి సహకారం, సలహాతో, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ సహాయం తో శస్త్ర చికిత్స విజవంతం చేసి ప్రాణ దానం చేశారు. అందుకు కృత్నజ్ఞతగా వారు అస్పత్రి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ని, అస్పత్రి శస్త్రచికత్స నిపుణులు కమలాధర్ ను, అస్పత్రి సూపరింటెండెన్ట్ కార్తికేయ రెడ్డిని, పూలమాల తో సత్కరించారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యుడు రాజగోపాల్ మాట్లాడుతు పామిడి అస్పత్రి లో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయి అని మెరుగయిన సేవలు అందించే డాక్టర్స్ ఉన్నారని పామిడి పట్టణ, గ్రామీణ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

# ఘనంగా సహజానంద సరస్వతి 75వ వర్ధంతి


**తాడిపత్రి -సూర్య వాస్తవం , జూన్ 26:**
అఖిలభారత కీసాన్ సభ ఏ.ఐ.కే.ఎస్.స్థాపించిన స్వామి సహజానంద సరస్వతి 75వ వర్ధంతి తాడిపత్రి ఎపిరైతు సంఘము నీయోజకవర్గ సమితి అద్వర్యములో ఘనమైన నివాళులు అర్పించడము జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా జిల్లారైతు సంఘము అద్యక్షులు, డి.చిన్నప్పయాదవ్, వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా అద్యక్షులు, టి.రంగయ్య, జిల్లారైతు సంఘము ఉపా ధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, తాడిపత్రి సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజివి యాదవ్.హజరై యారు కావడము జరిగింది. ఈ సంధర్బంగా ఎపి రైతుసంఘము జిల్లా అద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ.... ప్రముఖ స్వాతంత్ర సమంయోదులు, క్విట్ ఇండియా ఉద్యమములో కీలకపాత్ర వహించినాడు జాతీయవాది, రైతు ఉద్యమ నాయకుడు, అల్ఇండియా కిసాన్. సభమెదలుకుని. రైతాంగపోరాటాలకు వన్నెతెచ్చిన. స్వామి సహజానంద సరస్వతి బీహార్లో రైతు ఉద్యమానికి నాయకత్వం వహించారు భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించారని స్వామి సహజానంద సరస్వతి 1889 లో తూర్పు వాయవ్య ప్రావిన్సులలో జన్మించారు. ఆయన బీహార్లో రైతు ఉద్యమాన్ని ప్రారంభించారు. అతను భూమిహార్ బ్రాహ్మణ సమాజంలో సంస్కరణలు తీసుకురావడానికి ప్రయత్నించారు మరియు రైతులకు న్యాయం కోసం పోరాడారు 1936 లో అఖిల భారత కిసాన్సభనుస్థాపించడంలో కూడా ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారుసహజానంద సరస్వతి




రైతుల హక్కుల కోసం చేసిన పోరాటం కారణంగా ఆయనను రైతుభాంధవుడు అని కూడా పిలుస్తారు 1889 జన్మించిన ఆయన 1950 లో మరణించారు. స్వామి సహజానంద సరస్వతి జాతీయవాదిగ రైతు ఉద్యమ నాయకుడని బీహార్ రైతు ఉద్యమానికి నాయకత్వం, భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించడం, అఖిల భారత కిసాన్ సభమెదటి జాతీయ అద్యక్షులు అయన అనేక రైతు సంస్కరణలు తీసుకోచ్చిన ఘనత అయనది అయన సాధారణ జీవితముతో దేశమంతి కలియ తిరిగి మిలిటెంట్. రైతు పోరాటాలను నిర్మించిన ఎకైక వ్యక్తిఅని ఆయన అశయాలను కోనసాగిద్దామని పిలుపునివ్వడమైనది.ఈ కార్యక్రమములో తాడిపత్రి నీయోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ఓబిరెడ్డి, సీపీఐ తాడిపత్రి పట్టణ సహయ కార్యదర్శులు శ్రీరాములు, ఎఐటియుసి నాయకులు,రమణ, తాడిపత్రి రైతుసంఘము మండల కార్యదర్శి రామాంజినేయులు, నాయక్ అబ్రహమ్, రామక్రిష్ణ, రత్నమయ్య, సూర్య నారాయణ,శివారెడ్డి చంద్రశేఖర్ బాపిరెడ్డి, గోడ్డలి రాయుడు మారుతిప్రసాద్ తదితరులు పాల్గొనడమైనది.

## గన్మెన్లకు రిఫ్రెష్ కోర్సులు

### - రిఫ్రెష్ కోర్సులు ప్రారంభించిన ఏ.ఆర్ అదనపు ఎస్పీ



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 26:**జిల్లాలోని గన్ మేన్లకు ఆరు రోజుల పాటు రిఫ్రెష్ కోర్సులు ప్రారంభమయ్యాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకునిర్వహించిన రిఫ్రెష్ కోర్సులను ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆరురోజులపాటు స్థానిక డి.టి.సిలో నిర్వహించనున్నారు. ఫిట్నెస్, ముందస్తు జాగ్రత్తలు, డూస్ డోంట్స్, వెపన్ పై పరిజ్ఞానం, ఫైరింగ్, తదితర అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐలు జాఫర్, బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించాలి

- లేకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవు - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ హెచ్చరిక



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 26:** సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా ఐడి కార్డులు ధరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని కామారుపల్లి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ఐడి కార్డులు వేసుకోవడం లేదని, ఐడి కార్డులను ధరించని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో నీరు రావడం లేదని, వెంటనే నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్ రావు, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### కమలాపురం మార్కెట్ కమిటీ

## వైస్ చైర్మన్‌గా ఆకుల చలపతి



**చెన్నూరు - సూర్య వాస్తవం, జూన్ 26:** కమలాపురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్. గా ఆకుల చలపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కొండాల చెన్నయ్యలు ను నియమిస్తూ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నర సింహారెడ్డి. కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డిలు ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నూరుకి చెందిన ఆకుల చలపతి తెలుగు దేశం పార్టీలో కార్యకర్తగాను యువనేత గాను మండల నాయకుడు గాను తెలుగుదేశం పార్టీకి ఎనలేని కృషి చేశారు. అలాగే చెన్నూరు కొత్త గాంధీ నగర్ కు చెందిన కొండాల చెన్నయ్య ఆది నుంచి పార్టీకి కట్టుబడి పనిచేస్తూ వచ్చారు. ఈనెల 28వ తేదీన కమలాపురంలోని అమరావతి కళ్యాణమండపంలో మధ్యాహ్నం 3.45 గంటలకు మార్కెట్ కమిటీ చైర్మన్ రాఘవరెడ్డితో పాటు వైస్ చైర్మన్ ఆకుల చలపతి డైరెక్టర్ కొండాల చెన్నయ్య మరి కొంతమంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరవుతున్నారు.

## డా.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం



**రాప్తాడు - సూర్య వాస్తవం, జూన్ 26:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కొరకు తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాప్తాడు అంబేద్కర్ యువజన సంఘం కమిటీ నాయకులు తెలియజేశారు.రాప్తాడు మండల కేంద్రం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాము.ఎస్‌సి కాలనీకి ఎల్లప్పుడూ అండగా నిలిచే దండు రామంజీనేయులు తమ వంతు సహాయంగా రూ.50,000 విరాళం అందించారు.ఎస్‌సి కాలనీ ప్రజలు కమిటీ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన సహకారంతో కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.కమిటీ నాయకులు జయరాము బాల నాగేంద్ర ఎస్పీ నాగప్ప ఓబులేసు కృష్ణమూర్తి నాగప్ప రమేష్ ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

### సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గాను సందర్శించిన

## హజరత్ "మెహబూబ్-ఎ-సుభానీ" ముని మనవడు



**సిద్దవటం - సూర్య వాస్తవం, జూన్ 26:** సిద్దవటం పరకోటలోని సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గాను హజరత్ "మెహబూబ్-ఎ-సుభానీ" ముని మనవడు సయ్యద్ బషీర్ హుస్సేన్ బాగ్దాది కమలా పురం పీఠాధిపతి కుమారుడు సయ్యద్ జియావుల్ హాక్‌తో కలిసి గురువారం సందర్శించినట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ మగ్దూమ్ పీర్ ఖాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మెహబూబ్-ఎ-సుభానీ" 18 వ తరం మునిమనవడు సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి కాగా 24 వ తరం మునిమనవడు సయ్యద్ బషీర్ హుస్సేన్ బాగ్దాది అన్నారు. ఆయన సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గాలో ఫాతేహా నిర్వహించారన్నారు. "మెహబూబ్-ఎ-సుభానీ" అంటే "దేవుని ప్రియుడు" అని అర్థమని మెహబూబ్-ఎ-సుభానీ, లేదా అబ్దుల్ ఖాదిర్ జీలానీ, 1077-1166 మధ్య జీవించారన్నారు. ఆయన బాగ్దాద్‌లో గొప్ప సూఫీ గురువుగా ప్రసిద్ధి చెందారన్నారు. ఆయన బోధనలు సూఫీ ఇస్లాంపై గొప్ప ప్రభావాన్ని చూపాయన్నారు. మెహబూబ్-ఎ-సుభానీ సమాధి ఉన్న దర్గా, బాగ్దాద్‌లో ముస్లింలకు ఒక ముఖ్యమైన పుణ్యక్షేత్రమన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది యాత్రికులు ఆయన సమాధిని సందర్శిస్తారన్నారు. ఆయన ముని మనవడు సయ్యద్ బషీర్ హుస్సేన్ బాగ్దాది కమలాపురం పీఠాధిపతి కుమారుడు సయ్యద్ జియావుల్ హాక్ తో కలిసి సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గాను సందర్శించినట్లు తనను కలవడం సంతోషంగా ఉందని దర్గా పీఠాధిపతి సయ్యద్ మగ్దూమ్ పీర్ ఖాద్రి తెలిపారు.

# డ్రగ్స్ రహిత మదనపల్లే మన ధ్యేయం

- డ్రగ్స్ అంతమే యువత పంతం
- డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డిఎస్పీ





**మదనపల్లె - సూర్య వాస్తవం, జూన్ 26:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే మన అందరి నినాదమని, డ్రగ్స్ ను అంతం చేసేందుకు యువత, విద్యార్థులు నడుం బిగించాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష పిలుపు నిచ్చారు. గురువారం మదనపల్లె పట్టణం, సీఎస్ఐ జేసీఎం కమ్యూనిటీ హాల్లో డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎమ్మెల్యే షాజహాన్ బాషా, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, డిఎస్పీ మహేంద్ర లు హాజరయ్యారు. డ్రగ్స్ ని అంతం చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మదనపల్లె పట్టణానికి చెందిన వివిధ కళాశాల నుంచి సుమారు 5,000 మందికి పైగా విద్యార్థులు, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ ఇటీవల కాలంలో డ్రగ్స్ మాఫియా రంగంలోకి దిగి మత్తు పదార్థాలను విక్రయించేందుకు వివిధ కోణాలను అవలంబిస్తోందన్నారు. అందులో ముఖ్యంగా విద్యార్థులను పావులుగా చేసుకుంటోందన్నారు. కొంతమంది డ్రగ్స్ సులభంగా లొంగిపోవడం జరుగుతోందని వివరించారు. దీనివల్ల డ్రగ్స్ సామ్రాజ్యం విస్తరిస్తూ పలువురిని బానిసలుగా మారుస్తోందన్నారు. దీనివల్ల ఎంతోమంది యువత కేసుల్లో ఇరుక్కుని, తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటూ, తల్లిదండ్రులకు కంటతడి తెప్పిస్తూ కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. కాబట్టి డ్రగ్స్ ను నివారించేందుకు మనందరం నడుము కట్టాలని పిలుపునిచ్చారు. ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ నివారించేందుకు నడుం బిగించాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల జీవితాలు చిన్న భిన్నం అవుతున్నాయని, తద్వారా బంగారు భవిష్యత్తు ఉన్న యువత చీకటిలో మగ్గి పోవాల్సిన దుస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ డ్రగ్స్, గంజాయి ని అంతమొందించాలని, 2047 నాటికి విద్యార్థులు వికసిత్ భారత్ లో ముఖ్య భూమిక పోషించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజం, డ్రగ్స్ రహిత మదనపల్లె నిర్మాణంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ దేశం, రాష్ట్రం పటంలో మదనపల్లె అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలంటే కేవలం విద్యార్థుల వల్లే సాధ్యమన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అన్న సూక్తి కరెక్టుగా మదనపల్లె విద్యార్థులకు సరిపోతుందన్నారు. మదనపల్లె విద్యార్థులు ఎంతో ప్రతిభా వంతులని, ఏ విషయాన్ని అయినా అవలీలగా అవగాహన చేసుకుని, సమ సమాజ నిర్మాణం కోసం ముందడుగు వేస్తారన్నారు. ప్రస్తుత డ్రగ్స్ రహిత మదనపల్లెను నిర్మించుకోవడంలో విద్యార్థులే కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. కొంతమంది మాఫియా విద్యార్థులనే లక్ష్యంగా చేసుకునేందుకు పావులు కదుపుతారని వారి మాఫియా లో పడకుండా చాకచక్యంగా వారిని చట్టానికి పట్టివ్వాలని సూచించారు. ఎక్కడైనా సరే డ్రగ్స్ సరఫరా జరుగుతున్నా, విక్రయాలు చేపడుతున్నా, డ్రగ్స్, గంజాయి వినియోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 7995699097 కానీ, మదనపల్లె డిఎస్పీ 9440796738 నెంబర్లకు కానీ వెంటనే సమాచారం అందించి డ్రగ్స్ ను పూర్తిగా అంతం చేసేందుకు సహకరించాలన్నారు. విద్యార్థులు విద్యపై ఏకాగ్రత సాధించి తమ లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. స్టేజిపైన ఉన్న వారందరూ మీ స్థానం నుంచి వచ్చిన వారమేనన్నారు. కావున ప్రతి విద్యార్థి స్ఫూర్తి దాయకంగా విద్యను అభ్యసించి ఉన్నత పదవులను అలంకరించి ఇలాంటి స్టేజీలపై కూర్చోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరి బాధ్యతగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్థానిక మిషన్ కాంపౌండ్ నుంచి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంపై ప్రజలను చైతన్యం చేసేందుకు అవగాహన ర్యాలీ చేపట్టగా ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డిఎస్పీ లు జెండా ఊపి ప్రారంభించారు. మిషన్ కాంపౌండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం, చిత్తూరు బస్టాండ్, టౌన్ బ్యాంక్ సర్కిల్, బెంగళూరు బస్టాండ్, ఆనిబిసెంట్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్రూర్, తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, పోర్డు సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ, ఎల్ఎంసి కాలేజ్ ప్రిన్సిపాల్, పాస్టర్ రెవరెండ్ అబ్రహామ్, టూ టౌన్ సీఐ రామచంద్ర, ఎస్సైలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆర్ పిలు, అంగన్వాడీలు, మెప్మా సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

- డిఎంహెచ్‌ఓ డా.ఈ.బి.దేవి హెచ్చరిక



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 26:** జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసినట్లు రుజువైతే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డా.ఈ.బి. దేవి హెచ్చరించారు. గురువారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని తన చాంబర్‌లో జిల్లా స్థాయి గర్భస్థ పిండలింగ నిర్ధారణ కమిటీ సమావేశం డిఎంహెచ్ ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ జిల్లాలో జరుగుతున్న భ్రూణహత్యల గురించి ఆరాదీశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నొస్టిక్ సెంటర్‌లు అనుమతి లేకుండా నడుపుతుంటే వాటిపై ప్రభుత్వ నిబంధన మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డిఎంహెచ్‌ఓ స్పష్టం చేశారు. ఇంకా నిర్ధారణ కోసం ప్రయత్నించిన లేదా ప్రోత్సహించిన అట్టివారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ పరీక్షల నేరమని ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేసే విధంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా వివిధమాధ్యమాల ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి వాటన్నింటినీ ప్రతినెల సంబంధిత అధికారుల కు ప్రగతి నివేదికలను తీసుకొని సమీక్షించడం జరుగుతున్నదని సమావేశంలో డి ఎం హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణను అరికట్టే క్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ సహకారాలతో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆయా కుటుంబ సభ్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేపట్టరాదని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ద్వారా సందేశాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే అనంతపురం ప్రధాన కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08554 - 288234 ఫోన్ నెంబర్ ద్వారా ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వీడియోను రూపొందించి చట్టంపై ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత ఆపరేషన్ వారంలో ఒకటి అలాగే అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్ల తనిఖీ నివేదికలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు కూడా లింగ నిర్ధారణ చట్టం ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమాలు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు తెలిపారు. అనంతరం 3 అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్లకొత్త రిజిస్ట్రేషన్లు,1 రెన్యువల్, 5 మార్పులు చేర్పులు, ఒక సెంటర్ రద్దు పై తీర్మానించి ఆమోదించారు. ఈసమావేశంలో డా.నారాయణస్వామి, డా.నివేదిత, డా.రవికుమార్, డా .శ్రావణి , టీవీ అండ్ ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.అనుపమ జేమ్స్, స్వచ్ఛంద సంస్థ ఆర్.డి.టి ప్రతినిధి డా.దుర్గేశ్, ఎన్జీవో హెడ్స్ రామ్మోహన్, ఐసిడిఎస్ ప్రతినిధి సంధ్య, డా.విష్ణుమూర్తి, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ పాల్గొన్నారు.


# ఇంటి వద్దకే రేషన్ పంపిణీని సక్రమంగా చేపట్టాలి

- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 26:** 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను సక్రమంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం గార్లదిన్నె మండల కేంద్రంలోని ఎఫ్.పి షాప్‌ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారురాలి ఇంటి వద్దకే వెళ్లి జెసి రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి 30వ తేదీలోపల 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం లోకాయుక్త కు సంబంధించి భూమి సమస్యపై ఉన్న ఒక కేసును విచారించారు. తదనంతరం గార్లదిన్నె హౌసింగ్ హౌసింగ్ లేఔట్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, ఎఫ్.పి షాప్ డీలర్ రాధ, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణికి
## బీజేపీ కో - కన్వీనర్ వినతి



**తాడిపత్రి - సూర్య వాస్తవం, జూన్ 26:** భారతీయ జనతా పార్టీ సింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యం లో ఎమ్మెల్యే బండారు శ్రావణి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నియోజక వర్గంలో ప్రతి మండల కేంద్రాల్లో ఉన్న విలేజ్ క్లినిక్లలో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు షుగర్ టెస్ట్‌లు చేయడానికి ప్రతి విలేజ్ క్లినిక్లలో నర్సులను ఏర్పాటు చేయాలని సుగర్ టెస్ట్ చేపించుకునేవాళ్ళు వారు టెస్ట్ చేయించుకోవడానికి రోజు 500 ఖర్చు అవుతున్నది అని పనిచేసుకునేవారు చెబుతున్నారు. టౌన్‌కి వెళ్లి రావాలి, పొద్దున్నే ఏం తినకుండా వెళ్లాలి. టిఫిన్ చేయడానికి 10లేదా 11 అవుతుంది మరల ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. కావున షుగర్ టెస్ట్ చేయడానికి ప్రతి విలేజ్ క్లినిక్ లో నర్సును ఏర్పాటు చేయాలి నార్పల మండలంలోని గూగూడు కుల్లాయి స్వామి గుడి లో చైర్మన్ మరియు కమిటీ మెంబర్లను ఏర్పాటు చేయాలని, ఇలా చేయడం వల్ల సక్రమంగా పనులు జరుగుతాయని మరియు ఉత్సవాలు జరిగే సమయంలో ప్రజలు వీక్షించడానికి ఎల్ఈడి టీవీలు అక్కడక్కడ అమర్చాలని మరియు రెడీమేడ్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోమడ రాము రామ్ రెడ్డి నర్సింహారెడ్డి, జంగం అయ్యప్ప, రమేష్, నాగార్జున, పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**- ఆరోగ్యకర సమాజం కోసం యువత ముందంజ వేయాలి**



**తిరుపతి జిల్లా, పెళ్లకూరు - సూర్య వాస్తవం, జూన్ 26:** డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వలన యువత భవిష్యత్తు దెబ్బతింటోందని, అలాంటి చెడు అలవాట్లకు పూర్తిగా చెక్ పెట్టాలని పెళ్లకూరు సీఐ సంగమేశ్వర రావు అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇలాంటి పదార్థాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని, వాటిని పూర్తిగా వదిలేయాలని, యువత డ్రగ్స్ బానిసలుగా కాకుండా యాంటీ డ్రగ్స్ యోధులుగా ముందుకు రావాలని సూచించారు. విద్యాసంస్థలలో, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని చెప్పారు. చెడు స్నేహితుల ప్రభావం వల్ల విద్యార్థులు మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతుండటాన్ని గుర్తించి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీల రాణి, డాక్టర్ జితేంద్ర, ఎంఈఓ మించిల శంకరయ్య, వీఆర్వోలు, ఉపాధ్యాయులు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల పెంపకంతో జీవనోపాధి



**రాప్తాడు - సూర్య వాస్తవం, జూన్ 26:** ఉమ్మడి జిల్లాలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా పాడి గొర్రెలు మేకల పెంపకం సాగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు నియోజక వర్గంలోని చెన్నేకొత్తపల్లి రామగిరి కనగానపల్లి మండలాల్లో గొర్రెలు మేకలకు రూ.20 లక్షల విలువైన 3.50లక్షల డోసుల నట్టల నివారణ మందులను రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గొర్రెలు మేకలు పాడి ద్వారా ఎంతో మంది జీవనోపాధి పొందుతున్నారు. షెడ్లు వేసుకుని గొర్రెలు మేకలు పెంచుతూ వాటి ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే కొన్ని సంధర్భాల్లో వాటికి రోగాలు రావడం వలన అవి చనిపోయి ఆర్థికంగా నష్టపోతున్నారు. అలాంటి సమయంలో స్థానికంగా ఉన్న వెటర్నరీ వైద్యులను సంప్రదించాలని సూచించారు.గొర్రెలు మేకలకు ఎలాంటి రోగాలు రాకుండా నట్టల నివారణ మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పాడి రైతులకు గొర్రెలు మేకల పెంపకదారులకు అండగా ఉందన్నారు. పశుసంవర్ధకశాఖ డాక్టర్లు గొర్రెలు, మేకల పెంపకందారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల
## వ్యతిరేక దినోత్సవ మహార్యాలీ



**గుత్తి - సూర్య వాస్తవం, జూన్ 26:** గుత్తి మున్సిపాలిటిలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ మహా ర్యాలీ, అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా, సి.ఐ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ పుణ్యవతి, యం.ఈ.ఓ రవి నాయక్, పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌భాష, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా అధికారులు చంద్రశేఖర్, ప్రసన్న, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు చికెన్ శీనా, రెవెన్యూ సిబ్బంది, మెప్మా ఆర్.పిలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం





**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 26:** అన్నమయ్య జిల్లాలో గురువారం సాయంత్రం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఈ విషాదకర సంఘటన ఘటనకు సంబంధించి మదనపల్లె తాలూకా ఎస్ఐ చంద్రమోహన్ కథనం మేరకు బి.కొత్తకోట మండలం, గట్టు గ్రామం, పత్రవారిపల్లెకి చెందిన దార కృష్ణ మూర్తి కొడుకు డి.హరీష్ (24) సొంత పనిపై పుంగనూరుకు బైక్ పై వెళ్ళాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి అదే బైకులో ఇంటికి వస్తుండగా, మార్గ మధ్యంలోని మదనపల్లె మండలం, వలసపల్లె గ్రామం, బోయకొండ ఆర్చి వద్దకు రాగానే స్థానిక రామారావు కాలనీకి చెందిన యువకుడు స్వామినాథ్(24) బైక్ తో ఢీ కొట్టగానే హరీష్ మృతి చెందాడు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# డ్రగ్స్ మహమ్మారి అణుబాంబు కంటే ప్రమాదకరం

**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. దేశ యువతను కాపాడుకుందాం : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**- మాదకద్రవ్యాలు వినియోగించినా, అమ్మినా, నిల్వ ఉంచినా, రవాణా చేసినా 7 సంవత్సరాల జైలు శిక్ష : జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**- మాదకద్రవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేసి సమాచారం తెలపండి**





**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 26:** డ్రగ్స్ మహమ్మారి అణుబాంబు కంటే ప్రమాదకరమైనదని, మాదకద్రవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేసి సమాచారం తెలపాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తదితరులు గురువారం రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని శివాలయం సర్కిల్ నుండి నేతాజీ సర్కిల్ వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి అణుబాంబు కంటే శక్తివంతమైనదని ఇది భారతదేశంమే కాదు యావత్ ప్రపంచాన్ని వనికిస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ అనే మహమ్మారిని మొక్కగా ఉన్నప్పుడే తుంచి వేసే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు యువకులకు అవగాహన కల్పించి డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డ్రగ్స్ బారినపడి చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయిని, ఆర్థికంగా వెనకబడడం జరుగుతున్నదని అన్నారు. కొంతమంది విద్యార్థులు విద్యార్థులు తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి జీవితం నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు మాదకద్రవ్యాలు నియంత్రించడానికి గత సంవత్సర కాలం నుండి గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, మాదకద్రవ్యాలు వినియోగం, నియంత్రణ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ మండల పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా తదితర విషయాలు మీకు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియ జేయాలని అన్నారు. మీరు తెలియజేసిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమాచారాన్ని తెలపడం వలన సమాజానికి, భావితరాలకు మేలు చేసిన అవుతారని తెలిపారు. ప్రభుత్వం మాదక ద్రవ్యలపై ఈగల్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని వీరు అనునిత్యం గమనిస్తూ ఉంటారని తెలిపారు. యువతీ యువకులు అందరూ రక్తదానం, అవయవ దానం, అన్నదానం తదితర మంచి అలవాట్లనుఅలవర్చుకోవాలని, మంచి పనులను చేపట్టాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాదకద్రవ్యాలను ఉపయో గించడం వలన సమాజానికి, మనకు మన భవిష్యత్తు తరాల వారికి, విద్యార్థులకు ఎంత ప్రమాదకరము తెలియ జేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మాదకద్రవ్యాలు మనకు కనపడకుండా మన చుట్టూ చేరి మన కుటుంబాన్ని మన భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. ఇందుకోసం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష కిలోల గంజాయి సీజ్ చేయడం జరిగిందని, పిల్లల భవిష్యత్తు ఉంటేనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని నమ్మి మన ముఖ్యమంత్రి దీనికి ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చి ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ రోజున జిల్లాలోని వివిధ శాఖలు, విద్యాసంస్థలు మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని మదనపల్లిలో 6000 మందితో, రాజంపేటలో 2000, ప్రతి మండలాలలో 500 మందితో ఈ మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.

సమాజానికి చేసే చేటుని ప్రభుత్వం గుర్తించి అత్యంత మూలాల నుండి తొలగించాలనే ఉద్దేశంతో వ్యవస్థలన్నిటిని ఏకతాటిక వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పోలీస్ వ్యవస్థ, ప్రభుత్వ యంత్రాంగం అందరూ కలిసి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్థిని విద్యార్థులకు యువతకు ప్రజలకు అందరికీ అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థిని, విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకం రవాణా చేయడం ద్వారా కేసులు పడి తద్వారా ఉద్యోగాలకు అర్హత సాధించక వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితిని గమనించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థిని, విద్యార్థులు, యువతకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాఅంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం ద్వారా వీరికి అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. మీ తల్లి దండ్రులు వ్యయ ప్రయాసలకు గురై మీ భవిష్యత్తు బాగుండాలని ఉద్దేశంతో మీకు ఉన్నత చదువులు చదివించేందుకు స్కూల్లో కాలేజీలకు పంపుతున్నారని తెలిపారు. తెలిసో తెలియక కొంతమంది మాదకద్రవ్యాలకు బానిస గా మారుతున్నారని అన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, నిల్వ ఉంచిన, రవాణా చేసిన నేరంగా పరిగణించబడుతుందని దీనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని అన్నారు.

అలాగే ఎవరైనా వినియోగించి చనిపోయిన అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మాదకద్రవ్యాలు వినియోగించడం వలన మన శరీరంలోని నాడీ వ్యవస్థ, నరాల బలహీనత, మానసిక, ఆందోళనపై పెరగటం నిద్ర పట్టక పోవడం, ఏకాగ్రత కోల్పోవడం తదితర దుష్ప్రభావాలను గురవుతారని తద్వారా జీవితాన్ని కోల్పోయి మన తల్లిదండ్రులకు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసిన వారు అవుతానని ఉన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ పై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ, అటవీ, వైద్య, విద్య, డ్రగ్స్ కంట్రోల్, రాయచోటి ఎమ్మార్వో, వివిధ శాఖల అధికారులు, ఐటిఐ, పాఠశాలల ప్రతినిధులు విద్యార్థిని, విద్యార్థులు, మహిళా సంఘాలు, పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం : ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు - సూర్య వాస్తవం, జూన్ 26:** యువతీ యువకులు గంజాయి ఇతర మత్తు పదార్థాలను అలవాటు చేసుకుని సంతోషకరమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు దుర్వినియోగం అక్రమ రవాణా నివారణ దినోత్సవం ను చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల నుండి ఎంపిడిఓ కార్యాలయం సర్కిల్ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాక్ థాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పరిటాల సునీత ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ సిఐ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. జీవితం చాలా చిన్నది బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు వ్యాపారాలు చేస్తూ సంతోషకరమైన జీవితాన్ని పొందాలి అన్నారు. ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి జీవించాలంటే గంజాయి మత్తు పదార్థాలు జోలికి వెళ్ళకూడదు అన్నారు. వాటిని నిర్మూలించేందుకు పోలీస్ శాఖ అనేక చర్యలు తీసుకుంటోంది. ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ కొంతమంది గంజాయి సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటి పట్ల విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డిఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా వాడకంపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతోందన్నారు. ముఖ్యంగా యువత ఈ మత్తులో పడి జీవితాలని నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు గంజాయికి బానిసలుగా మారవద్దు అని తెలియజేశారు.

# కేసీ కెనాల్ పనులకు 2 కోట్ల 80 లక్షలు మంజూరు

**- ఆదిమాయపల్లి కడప మధ్య మెయిన్ కాలువలో కొనసాగుతున్న పనులు**



**చెన్నూరు - సూర్య వాస్తవం, జూన్ 26:** కేసీ కెనాల్ కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు ఆదినిమ్మాయిపల్లి చెన్నూరు చిన్న మాచుపల్లి, ఉప్పరపల్లి, రామనపల్లి, కడప పరిధిలోని అలంఖాన్ పల్లి, పాత కడప ప్రాంతాల్లో కాలవల పూడికతీత, కంప చెట్లు తొలగింపు, కాలువల వెంబడి మట్టి రోడ్డు వేసేందుకు నిర్వహణ పనులు కింద రెండు కోట్ల 80 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఆది నిమ్మాయిపల్లి చెన్నూరు, ఉప్పరపల్లి, చిన్న మాచుపల్లి, రామనపల్లి, కేసీ కెనాల్ నిర్వహణ కొరకు చేపట్టేందుకు కోటి 20 లక్షలు ఖర్చు చేయనున్నారు. అలాగే అలంఖాన్ పల్లి, కడప, పాత కడప పలు ప్రాంతాల్లో కేసీ కెనాల్ బాగోగులు పనులకు కోటి 60 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఆది నిమ్మాయిపల్లి కడప మెయిన్ కేసీకెనాల్ కాలువలో గత నాలుగు రోజులుగా పూడిక పనులు నిర్వహిస్తున్నారు. కాలువలో పేరుకుపోయిన మట్టి గుర్రపు టెక్కలు ప్రొక్లైన్‌తో తొలగిస్తున్నారు. గతకొన్ని సంవత్సరాలుగా కేసీ కెనాల్ నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో కాలవల్లో గుర్రపు టెక్కలు పిచ్చి మొక్కలు పూడికతో కప్పబడి కాలువలు ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరు సక్రమంగా అందకుండా పోయేది. కాలువలు ఇరువైపులా కంప చెట్లు, పిచ్చి మొక్కలతో పెరగడం కాలువ పక్కన రోడ్డు కూడా సక్రమంగా లేకపోవడంతో రైతులు అనే ఇబ్బందులు పడుతూ వచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం వెంటనే సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి. కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి కేసీ కెనాల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు ప్రతిపాదన తయారు చేయడం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మంజూరైన నిధులు తో ఆదినిమాయపల్లి కడప మెయిన్ కాలువలో జరుగుతున్న పనులు ను కడప డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ టి.వెంకట సుబ్బారెడ్డి (బుజ్జన్న) పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఈ పనులను కేసీకెనాల్ ఏ.ఈ.టి గంగిరెడ్డి, పలువురు అధికారులు పరిశీలించారు. కెసికెనాల్ ఏఈటి గంగిరెడ్డి మాట్లాడుతూ కేసీ కాలువలు శాశ్వితమరమ్మత్తుల కోసం ఏడు కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని ప్రస్తుతం పూడిక పనులు కంపచెట్లు తొలగింపు కాలువలు పక్కన మట్టి రోడ్లు వేసేందుకు ఆదినిమాయిపల్లి చెన్నూరు ప్రాంతాలకు కోటి 20 లక్షలు, కడప పరిసర ప్రాంతాలకు కోటి 60లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ నిధులతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# ఆ మాటలు నేను అనలేదు

## పెళ్లి వ్యాఖ్యలపై ప్రియాంకా చోప్రా క్లారిటీ



పెళ్లిళ్లపై తాను చేసినట్లుగా ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను ఖండించిన ప్రియాంకా చోప్రాఅవి తాను చేయలేదని, సామాజిక మాధ్యమాల్లో ఎవరో సృష్టించారని వెల్లడి ఆన్‌లైన్‌లో వచ్చే ప్రతి వార్తను నమ్మవద్దని ప్రజలకు సూచన ఇతరుల దృష్టిని ఆకర్షించడానికే ఇలాంటివి వైరల్ చేస్తారని వ్యాఖ్య ఏదైనా నమ్మే ముందు ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకోవాలని విజ్ఞప్తి ప్రముఖ సినీ నటి ప్రియాంకా చోప్రా, పురుషులు ఎలాంటి మహిళలను వివాహం చేసుకోవాలనే అంశంపై తాను చేసినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొన్ని వ్యాఖ్యలపై తాజాగా స్పందించారు. ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని ఆమె స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలు సులభంగా వైరల్ అవుతుండటం విచారకరమని ఆమె అన్నారు.

"వర్జినిటీ ఉన్న అమ్మాయిని కాదు, మంచి గుణాలున్న మహిళను వివాహం చేసుకోండి. ఎందుకంటే వర్జినిటీ అనేది ఒక్క రాత్రితో పోతుంది కానీ, సభ్యత, సంస్కారం జీవితాంతం ఉంటాయి" అంటూ ప్రియాంక వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరిగింది. ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో, సదరు వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన ప్రియాంకా చోప్రా, వాటిని తీవ్రంగా ఖండించారు. "ఇలాంటి వ్యాఖ్యలు నేను చేయలేదు. ఈ విధంగా నేను ఎక్కడా మాట్లాడలేదు. ఇది కేవలం సామాజిక మాధ్యమాలలో ఎవరో సృష్టించిన వార్త మాత్రమే, ఇందులో ఎలాంటి నిజం లేదు" అని ఆమె స్పష్టం చేశారు. ఇతరుల దృష్టిని ఆకర్షించి, వైరల్ కావడం కోసం ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ఈ రోజుల్లో చాలా తేలికైపోయిందని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు. "ఇలాంటి వార్తలను నమ్మే ముందు దయచేసి ఒక్కసారి క్రాస్ చెక్ చేసుకోండి. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతి వార్తనూ గుడ్డిగా నమ్మవద్దు" అని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి తప్పుడు సమాచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.

# 'కన్నప్ప' అంటే ఓ సాహసం.. ఓ ప్రయోగం!

- మంచు విష్ణు బ్యానర్ నుంచి 'కన్నప్ప'
- నేడు విడుదలవుతున్న సినిమా - భారీతనమే ప్రధానమైన బలం
- భారీ తారాగణం ప్రత్యేకమైన ఆకర్షణ - అందరి దృష్టి వసూళ్ల పైనే



మంచు విష్ణు 'కన్నప్ప' ప్రాజెక్టును కదిలించగానే అందరూ చాలా ఆశ్చర్యపోయారు. ఎందుకంటే కృష్ణం రాజు తరువాత ఆ కథ వైపు కన్నెత్తి చూసినవాళ్లు లేరు. కృష్ణంరాజు 'భక్త కన్నప్ప' 1976లో ప్రేక్షకుల ముం దుకు వచ్చింది. ఆ రోజుల్లో అది భారీ బడ్జెట్ సినిమా. ముళ్లపూడి వెంకటరమణ మాటలు .. బాపు దర్శక ప్రతిభ .. సత్యం సంగీతం.. రామకృష్ణగానం .. కృష్ణంరాజు – రావు గోపాలరావు నటన ఆ సినిమాను ఆణిముత్యంగా మార్చాయి. 'భక్త కన్నప్ప' ఒక అద్భుతమైన కాంబినేషన్. మళ్లీ అలాంటి ఒక కాంబినేషన్ సెట్ కావడం అసాధ్యమనే ఎవరూ కూడా ఆ కథపై దృష్టిపెట్టలేదు. కానీ మంచు విష్ణు మళ్లీ ఈ కథను తన భుజాన వేసుకున్నాడు. వందల కోట్లతో ఈ సినిమాను నిర్మించాలనే ఆయన ఆలోచన ఒక సాహసమైతే, ఈ కథను న్యూజిల్యాండ్ కి తరలించడం ఒక ప్రయోగమని చెప్పాలి. దాదాపుగా అక్కడే ఈ సినిమాను చిత్రీకరించారు. రేపే ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు.

'కన్నప్ప'ను పాన్ ఇండియా సినిమాగా రిలీజ్ చేయాలనే ఆలోచన ఉండటం వలన, ముఖ్యమైన పాత్రల కోసం ఇతర భాషలకు చెందిన స్టార్స్ ను తీసుకున్నారు. ఆ జాబితాలో మోహన్ లాల్ .. శరత్ కుమార్ .. అక్షయ్ కుమార్ కనిపిస్తారు. ఇక ప్రభాస్ కూడా ఈ సినిమాలో మెరవనుండటం మరో విశేషం. భారీతనం .. భారీ తారాగణం ఈ సినిమాకి ఎంతవరకూ హెల్ప్ అవుతుందో, వసూళ్ల పరంగా ఈ సినిమా ఏ స్థాయి రికార్డులను సృష్టిస్తుందో చూడాలి మరి.

# 1960 నేపథ్యంలోని కథ .. కోలీవుడ్ కి నాని?



కోలీవుడ్‌కి నాని .. ఓ తమిళ సినిమాలో ఆయన చాలా కీలకమైన పాత్రను పోషించనున్నాడనే టాక్ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. అందుకు సంబంధించి రంగం సిద్ధమైందని అంటున్నారు. ఇటీవల తెలుగులో నాని నటించిన 'హిట్ 3' సినిమా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాలో కార్తీ ఒక కీలకమైన పాత్రలను పోషించాడు. 'హిట్ 4'లో హీరోగా చేసేది కార్తీనే. ఇక తమిళంలో తను చేసే సినిమాలో ఒక కీలకమైన పాత్రను చేయమని కార్తీ కోరడంతో నాని అందుకు అంగీకరించాడని అంటున్నారు. గతంలో వెట్రి మారన్ దగ్గర అసిస్టెంట్‌గా పనిచేసిన తమిళ్ ఈ సినిమాకి దర్శకుడు. జులై నుంచి ఈ సినిమా సెట్స్ పైకి వెళుతుందని చెబుతున్నారు. 1960ల నాటి కాలంలో .. రామేశ్వరం సముద్రతీర నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని సమాచారం.

ఇటీవలే 'సర్దార్ 2' సినిమాను పూర్తి చేసిన కార్తీ, ప్రస్తుతం 'ఖైదీ 2' సినిమా పనులతో బిజీగా ఉన్నాడు. వచ్చే నెల నుంచి తమిజ్ ప్రాజెక్టుపైకి వెళతాడు. కెరియర్ పరంగా కార్తీకి ఇది 29వ సినిమా. ఈ సినిమా కోసం ఆల్రెడీ నివిన్ పౌలీనీ .. జయరామ్ ను ఎంపిక చేశారు. ఈ సినిమాకి నాని ఓకే అనడంలో ఎంతవరకూ నిజముందనేదే తేలాలి.





## ఆటకే కొత్త రూపునిస్తున్నాడు..

# పంత్‌పై గ్రెగ్ చాపెల్ ప్రశంసల వర్షం

- రిషబ్ పంత్ ఆటతీరుపై ఆసీస్ దిగ్గజం ప్రశంసలు
- ఆటను పంత్ కొత్తగా ఆవిష్కరిస్తున్నాడని కొనియాడిన గ్రెగ్ చాపెల్

పంత్ బ్యాటింగ్ ఆడమ్ గిల్‌క్రిస్ట్‌ను గుర్తుకు తెస్తుందన్న మాజీ కోచ్ ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లలోనూ పంత్ సెంచరీలు టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఆటతీరుపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్, భారత జట్టు మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్ ప్రశంసల జల్లు కురిపించాడు. పంత్ తన బ్యాటింగ్‌తో క్రికెట్ ఆటకు కొత్తదనాన్ని అద్దుతున్నాడని, ఆటను పునర్నిర్వచిస్తున్నాడని చాపెల్ కొనియాడాడు. ఇంగ్లాండ్‌తో హెడింగ్లీ వేదికగా జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో పంత్ ప్రదర్శించిన సాహసోపేతమైన ఆటతీరు అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఈ మ్యాచ్‌లో పంత్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ శతకాలు బాది చరిత్ర సృష్టించాడు. ఈ ఘనత సాధించిన రెండో వికెట్ కీపర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు. అలాగే టెస్టు క్రికెట్‌లో భారత వికెట్ కీపర్లలో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీని అధిగమించాడు. ఈ అద్భుత ప్రదర్శనపై గ్రెగ్ చాపెల్ మాట్లాడుతూ, పంత్ బ్యాటింగ్ కళకు కొత్త నిర్వచనం ఇస్తున్నాడని పేర్కొన్నాడు. పీటీఐ వార్తా సంస్థతో చాపెల్ మాట్లాడుతూ... "రిషబ్ అందం ఏంటంటే, అతను చాలా వేగంగా పరుగులు చేస్తాడు. అతని ప్రదర్శన అసాధారణమైంది. అతను ఆడిన కొన్ని షాట్లు ఎంసీసీ క్రికెట్ నియమావళిలో ఉండవు. ఒక బ్యాట్స్‌మన్‌గా అతను నిజంగా ఆటకు కొత్త రూపునిస్తున్నాడు. ఆధునిక టెక్నాలజీతో బ్యాట్లు కూడా చాలా మారాయి. పాత బ్యాట్లతో సాధ్యంకాని షాట్లను ఇప్పుడు ఆడగలుగుతున్నారు. అతని ఆట చూడటానికి చాలా ఉత్సాహంగా ఉంటుంది" అని వివరించాడు. పంత్ తనకు దిగ్గజ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్‌ను గుర్తుకు తెస్తాడని, అతని ఆటను అంచనా వేయడం కష్టమని చాపెల్ తెలిపాడు. "నేను అతడిని మొదటిసారి చూసినప్పుడు, నాకు ఆడమ్ గిల్‌క్రిస్ట్ గుర్తొచ్చాడు. ఇద్దరూ భిన్నమైన ఆటగాళ్లు. కానీ ఒక వికెట్ కీపర్ ఆ స్థాయిలో బ్యాటింగ్ చేసి, వేగంగా పరుగులు చేయగలిగితే జట్టుకు ఎంత తేడా వస్తుందో చూడొచ్చు. మొదటి బంతి నుంచే అతని నుంచి ఏం ఆశించాలో మీకు ఎప్పటికీ తెలియదు. ఏ దశలోనైనా అతను ఫాస్ట్ బౌలర్లపైకి దూసుకెళ్లొచ్చు లేదా ఫాలింగ్ ర్యాంప్ షాట్ ఆడొచ్చు. అతని ఆటను ఎప్పుడూ అంచనా వేయలేం. ఇది ప్రత్యర్థి జట్టును ఎప్పుడూ ఒత్తిడిలో ఉంచుతుంది. అతను ఒక మ్యాచ్ విన్నర్. ఆ మ్యాచ్‌లో కూడా దాదాపు తేడా చూపించాడు" అని చాపెల్ ప్రశంసల జల్లు కురిపించాడు.

## కేవలం 1 వికెట్ తీసిన

# జడేజాపై మంజ్రేకర్ తీవ్ర అసంతృప్తి!

- పిచ్‌పై రఫ్ ఉన్నా జడేజా సద్వినియోగం చేసుకోలేదని వ్యాఖ్య



లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు 5 వికెట్ల తేడాతో ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈ ఓటమి అనంతరం, భారత మాజీ క్రికెటర్, క్రికెట్ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ జట్టు ప్రదర్శనపై తన అభిప్రాయాలను వెల్లడించాడు. ముఖ్యంగా, సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా ఆటతీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. భారత పేసర్లు పిచ్ నుంచి పెద్దగా సహకారం లభించకపోయినా కష్టపడ్డారని చెబుతూనే, జడేజా మాత్రం అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నాడని మంజ్రేకర్ విశ్లేషించాడు. జియోహాట్‌స్టార్‌లో ప్రసారమైన 'మ్యాచ్ సెంటర్ లైవ్' కార్యక్రమంలో మంజ్రేకర్ మాట్లాడుతూ, "ప్రసిద్ధ్ కృష్ణ వంటి యువ ఆటగాళ్ల విషయంలో అతిగా విమర్శించడం సరికాదు. వారి ఆటలో మెరుగుపరు చుకోవాల్సిన అంశాలు స్పష్టంగా ఉన్నాయి" అని పేర్కొన్నారు. అయితే, రవీంద్ర జడేజా విషయంలో మాత్రం తాను విమర్శనాత్మకంగానే ఉంటానని స్పష్టం చేశారు. "ఇది ఐదో రోజు పిచ్. అతడు ఉపయోగించుకోవడానికి రఫ్ ప్యాచెస్ కూడా ఉన్నాయి. కొన్ని అవకాశాలు వచ్చినప్పటికీ, అనుభవం ఉన్న ఆటగాడిగా అతడి నుంచి ఇంకా ఎక్కువ ఆశించాల్సి ఉంటుంది" అని మంజ్రేకర్ అన్నాడు. ఈ మ్యాచ్‌లో రవిచంద్రన్ అశ్విన్ లేని లోటును భర్తీ చేస్తూ ప్రధాన స్పిన్నర్‌గా బరిలోకి దిగిన జడేజా, ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యాడు. లెఫ్ట్ హ్యాండర్ ఆఫ్ స్టంప్ అవతల స్పష్టంగా రఫ్ కనిపిస్తున్నప్పటికీ, దానిని ఉపయోగి ంచుకుని నిలకడగా టర్న్ రాబట్టలేకపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో 24 ఓవర్లు బౌలింగ్ చేసి 104 పరుగులు ఇచ్చి కేవలం ఒకే ఒక్క వికెట్ (ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్) పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ కూడా దక్కలేదు.

"ఇవేమీ పిచ్ ఏమాత్రం సహకరించని సాధారణ ఇంగ్లీష్ పరిస్థితులు కావు" అని మంజ్రేకర్ కొనసాగించారు. "ముఖ్యంగా బెన్ డకెట్‌కు బౌలింగ్ చేసే సమయంలో, పిచ్‌పై ఉన్న రఫ్‌ను జడేజా సరిగ్గా ఉపయోగించుకోలేదని నేను భావిస్తున్నాను. బెన్ స్టోక్స్‌పై కొంత ప్రయత్నం చేశాడు. కానీ, డకెట్ విషయంలో చాలా ఆలస్యంగా జడేజా రఫ్‌ను సరిగ్గా ఉపయోగించడం ప్రారంభించాడు. అనుభవజ్ఞులైన బౌలర్లు, సీనియర్ బ్యాటర్లతో ఆడుతున్నప్పుడు, వ్యూహాత్మక అవగాహన మరింత ఎక్కువగా ఉండాలని ఆశిస్తాం. ఈ విషయంలో జడేజా నిరాశపరిచాడని నాకు అనిపించింది" అని ఆయన తెలిపారు. "సీమర్లకు పిచ్ నుంచి ఎలాంటి సహాయం అందలేదు, కానీ జడేజాకు కనీసం పిచ్‌లో అనుకూలించే అంశాలున్నాయి" అని మంజ్రేకర్ జోడించారు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జడేజా ఈ టెస్టులో కొన్ని నాణ్యమైన బంతులు వేసినప్పటికీ, మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేయలేకపోయాడు. చివరి రోజు ఇంగ్లాండ్ జట్టు విజయవంతంగా లక్ష్యాన్ని ఛేదించింది. బెన్ డకెట్ అద్భుతమైన 149 పరుగులతో పాటు, జాక్ క్రాలీ, జో రూట్, జామీ స్మిత్‌ల కీలక ఇన్నింగ్స్‌లతో ఆతిథ్య జట్టు 82 ఓవర్లలో 373/5 స్కోరు చేసి ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత్ ప్రస్తుతం 0–1 తేడాతో వెనుకబడింది. కాగా, ఇరుజట్ల మధ్య రెండో టెస్టు జులై 2 నుంచి ఎడ్జ్ బాస్టన్ లో జరగనుంది.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**- మాజీ మంత్రి పెద్దిరెడ్డి వాస్తవాలు గ్రహించి మాట్లాడాలి**

**- టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ విమర్శ**



**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 26 :** రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇటీవల వైఎస్ఆర్సిపి మాజీమంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూటమి పాలనలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో గుర్తుకురాని రైతులపై మాజీ మంత్రి పెద్దిరెడ్డికి అకస్మాత్తుగా ప్రేమ పుట్టుకొచ్చిందంటూ ఎద్దేవా చేశారు.గత వైకాపా ప్రభుత్వం ధరల 3 వేల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చి అమలు పరచలేదన్నారు. ఒకవేళ ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ఉంటే ప్రస్తుతం టమోటో పంటకు గిట్టుబాటు ధర కల్పించే అవకాశం ఉండేదన్నారు. టమోటో,వరి ధరలు ఏపీలోనే దేశవ్యాప్తంగా తగ్గుముఖంగా ఉన్నాయని ఈ విషయాలను గ్రహించాలన్నారు. మామిడి రైతులను ఆదుకునే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం తోతాపురి రకానికి కేజీకి రూ.4 ప్రోత్సాహకం అందిస్తోందని గుర్తు చేశారు. అదేవిధంగా వరి, పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.గత ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధితో కలిపి రైతు భరోసా ఏడాదికి రూ.13500 ఇస్తే,ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందిస్తున్నామన్నారు.అధికారం పోయినా వైసిపి నాయకుల అహంకారం తగ్గలేదన్నారు.ఇటీవల జగన్ పర్యటనలో సింగయ్య అనే దళితుడు కాన్వాయ్ కింద పడి చనిపోతే పట్టించు కోకుండా మానవత్వాన్ని మంట గలిపా రన్నారు. అక్కడ కేవలం మూడు వాహనాలు,100 మందికి మాత్రమే పోలీసులు అనుమతిస్తే పరామర్శ పేరుతో బలప్రదర్శనలు చేస్తూ వేలాదిగా తరలివచ్చి ముగ్గురు అమాయకుల మృతికి కారణమయ్యారని విమర్శించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే,యువతను రెచ్చగొట్టి రౌడీయిజయాన్ని పెంచి పోషిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఇతర మంత్రులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారన్నారు. దీనిని ఓర్చుకోలేని వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.వైఎస్ఆర్సిపిని,ఆ పార్టీ నాయకులను నమ్మే పరిస్థితులు రాష్ట్ర ప్రజలు లేరని స్పష్టం చేశారు. ఇకనైనా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.



# తేనేటి విందులో మంత్రి సతీమణి హరితమ్మ

**- హరితమ్మకు ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు, నాయకులు**


**రాయచోటి-సూర్య వాస్తవం, జూన్ 26:** చిన్నమండెం మండల పరిధిలోని చిన్నర్సు పల్లె గ్రామానికి చెందిన వడ్డేపల్లిలో గురువారం ఈశ్వరయ్య ఇచ్చిన తేనేటి విందులో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి మండిపల్లి హరితమ్మ పాల్గొన్నారు. విందు అనంతరం గ్రామస్తులతో మమేకమై, ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలుకుతూ సాదరణగా స్పందించారు. ఆమెకు గ్రామ పెద్దలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి రుణాలను

# సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే సునీత

**రాప్తాడు -సూర్య వాస్తవం, జూన్ 26 :**

కూటమి ప్రభుత్వం అందిస్తున్న స్త్రీ నిధి రుణాలను ప్రతి ఒక్క సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలియజేశారు.చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో స్త్రీ నిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 198మహిళా స్వయం సహాయక సంఘాలలోని 441మంది సభ్యులకు రూ.4.38కోట్ల స్త్రీనిధి ఋణాలు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే సునీత మహిళలతో మాట్లాడి రుణాల ద్వారా ఎలా ఉపాధి పొందుతున్నారని ఆరా తీశారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు కనీసం ఇంటి అవసరాలకు కూడా తమ భర్తల మీద ఆధారపడేవాళ్ళు అయితే ఇప్పుడు వారే ఆర్థిక అభివృద్ధి సాధించి భర్తలు కూడా వారిపై ఆధారపడే స్థాయికి వచ్చారన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఆయన ఆరోజు డ్వాక్రా సంఘాలు తీసుకురావడం వల్లే మహిళలు స్వయం ఉపాధితోపాటు వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్నారు.తమ పిల్లలను కూడా ఉన్నత చదువులు చదివించుకుంటున్నారు. ప్రస్తుతం రుణాలు పొందిన మహిళలు వాటిని ఇంటి అవసరాలకు కాకుండా ఏదైనా వ్యాపారానికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మీరు ఈ రుణాలను సద్వినియోగం చేసుకోకపోతే తిరిగి చెల్లించడం కూడా కష్టమవుతుందన్నారు. ప్రతి మహిళ తీసుకున్న రుణానికి క్రమం తప్పకుండా కంతులు చెల్లించాలని సూచించారు. మహిళలకు ఈ ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తోందిఅని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న అందరికీ రూ.15వేల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు.ఈ పథకం ఇంకా ఎవరికైనా రాకపోతే అందుకు గల కారణాలు కనుక్కోవాల్సిన బాధ్యత టిడిపి నాయకులు తీసుకోవాలన్నారు. వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూడాలన్నారు.త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు.








# రెటీనా పెయింట్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**- కృషితో నాస్తి దుర్భిక్షం కష్టేఫలి**

**- ఎమ్మెల్యేని శాలబాలతో సన్మానించిన షేక్ మజీద్**



**నాయుడుపేట - సూర్య వాస్తవం, జూన్ 26:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఏ ఎల్ సి ఎం గ్రౌండ్ ఎదురుగా నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ కుమారుడు నూతనంగా ఏర్పాటు చేసిన రెటీనా పెయింట్స్ లిమిటెడ్ షాపును గురువారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు పట్టుదలతో ఏపనినైనా సమయపాలన పాటిస్తూ శ్రద్ధగా మనసుపెట్టి వ్యాపారం చేయాలన్నారు. అదే విధంగా యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వంత కాళ్లపై నిలబడేందుకు వ్యాపారాలు వైపు మొగ్గు చూపడం అభినందనీయమన్నారు.రఫీ కుమారుడు షేక్.మజీద్ ఏర్పాటు చేసిన రెటీనా పెయింట్స్ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ సందర్భంగా షేక్ రఫీ ఆయన కుమారుడు షేక్ మజీద్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ల తోపాటు పలువురు నాయకులకు శాలవాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనం భేటీ విజయ భాస్కర్ రెడ్డి, నాయుడుపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,దొరవారి సత్రం మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి,జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పలుకూరు ముత్యాలయ్య,కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య, మొండెం బాబు,వినుకొండ ధనంజయ,పసల చెంగయ్య గూడూరు సుధీర్ రెడ్డి, షేక్ కరీం సాహెబ్. షేక్ ఖాదర్ భాష,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను అరికట్టాలి

**- కమిషనర్ షేక్. ఫజులుల్లా**

**నాయుడుపేట - సూర్య వాస్తవం,జూన్ 26:**

మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం నాయుడుపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్కు సెంటర్ నుండి బజారు వీధి, దర్గా రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, ఎంపీడీవో కే సురేష్ బాబు,ఎంఈఓ మునిరత్నం, డీఎస్పీ చెంచు బాబు, పట్టణ సిఐ బాబిలు మాట్లాడారు.యువత మాద కద్రవ్యాలు అలవాటు పడి భవిష్యత్తును అంధకారంలోకి తీసుకు వెళ్లొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ మాధకు ద్రవ్యాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## టోల్ గేట్లలో స్కామ్...

# పట్టించుకోని అధికారులు

**- లబోతిబోమంటున్న వాహనదారులు**

**హిందూపురం -సూర్య వాస్తవం, జూన్ 26:** హిందూపురం రూరల్ లేపాక్షి మండల సమీపంలో చోళ సముద్రం వద్ద హైవే అధికారులు టోల్గేట్ను ప్రారంభించారు. ఇక్కడ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ సిబ్బంది తమకు ఇష్టం వచ్చినట్టుగా టోల్ గేట్ లో ఫాస్ట్ ట్యాగ్ ద్వారా రెండు మూడు సార్లు కట్ అవుతున్నాయి.




దీనిపై టోల్గేట్ సిబ్బందిని అడుగగా మాకు సంబంధం లేదని అది ఆన్లైన్ ద్వారా కట్ అవుతుందని చెబుతున్నారు. ఇది ఒక పెద్ద దందాగా నడుస్తోందని ఇలా ప్రతి టోల్గేట్లలో జరిగితే ఎంత ఆదాయం వస్తుందో ఒకసారి గుర్తుంచుకోవాలని హిందూపురం ప్రాంతానికి చెందిన షానవాజ్ ఖాన్ తనకు జరిగిన అన్యాయాన్ని పూర్తి ఆధారాలతో చూపించి మరొకసారి ఇది జరిగితే తన కోర్టును ఆశ్రయిస్తానని చాలా సార్లు ఇలా జరుగుతూనే ఉందని ఆయన టోల్గేట్ నిర్వహిస్తున్న వ్యక్తులకు ఘాటుగా హెచ్చరించారు. ఈ విషయం ప్రభుత్వం కూడా గమనించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.

# సంచార జాతులకు ధ్రువీకరణ పత్రాలు మంజూరులో నిర్లక్ష్యం తగదు

**-పనబాక గంగ బాబు**

**నాయుడుపేట - సూర్య వాస్తవం,జూన్ 26:**

నాయుడుపేట పట్టణంలోని సంచార జాతుల (ఎస్ టి )వారికి ఆధార్ ఐడెంటిఫికేషన్ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడంలో సచివాలయ అడ్మిన్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పనబాక భూలక్ష్మి సేవా సమితి సభ్యులు పనబాక గంగబాబు అన్నారు. నాయుడుపేట పట్టణంలోని రాజగోపాల్ పురం సచివాలయ అడ్మిన్ పట్టణం పట్టణంలోని సంచార జాతులకు(ఎస్ టి) ఆధార్ ఐడెంటిఫికేషన్ ధ్రువీకరణ పత్రములు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ ఐడెంటిఫికేషన్ ధ్రువీకరణ పత్రాలు కోసం వచ్చిన సంచార జాతుల(ఎస్ టి) వారిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గురువారం పట్టణంలోని సంచార జాతులకు (ఎస్ టి )చెందిన నక్కల డబ్బా ఆది ఆధార్ ఐడెంటిఫికేషన్ ధ్రువేరుకరణ పత్రం కోసం రాజగోపాల్ పురం సచివాలయ అడ్మిన్ సంప్రదించగా నిర్లక్ష్యంగా వ్యవహరించి తహసిల్దారును కలవాలని తిప్పి పంపి వేశారని అన్నారు. దీనితో పనబాక గంగ బాబు జువ్వలపాలెం అడ్మిన్ సంప్రదించి నక్కల డబ్బా ఆదికి ఆధార్ ఐడెంటిఫికేషన్ ధ్రువకరణ పత్రాన్ని ఇప్పించారు. ఏ ఆధారం లేని సంచారజాతులకు(ఎస్ టి) ఆధార్ ఐడెంటిఫికేషన్ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసిందని గుర్తు చేశారు.ఇకనైనా సచివాలయ అడ్మిన్లు సంచార జాతులకు (ఎస్ టి )అవసరమైన ఆధార్ ఐడెంటిఫికేషన్ పత్రాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీఐ యుగంధర్




**పామిడి - సూర్య వాస్తవం, జూన్ 26:** యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని పామిడి సీఐ యుగేందర్ , ఎమ్మార్వో షర్మిల, ఎంపీడీవో తేజస్విని, గుత్తి ఎక్సైజ్ సి ఐ ఉమా దేవి , పామిడి కళాశాల ప్రిన్సిపల్ సుభద్ర, వీడి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం నాడు ప్రపంచ మాదక ద్రవ దినోత్సవం సందర్భంగా పామిడి లో పోలీసుశాఖల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.విద్యా ర్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది,ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిటిసి సిఐ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**- ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**





**అనంతపురం క్రైం - సూర్యవాస్తవం, జూన్ 26:** అనారోగ్యంతో మృతి చెందిన అనంతపురం డి.టి.సి సి.ఐ పవన్ కుమార్ మృతదేహానికి గురువారంనాడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈయన పోలీసుశాఖలో 1996 సంవత్సరం ఎస్సైగా చేరారు. ప్రస్తుతం ఈయన సి.ఐగా అనంతపురం డి.టి.సి లో పని చేస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న అనంతపురంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈయనకు భార్య పుష్పావతి, ఇద్దరు కొడుకులు ఉన్నారు. బంధువులు, స్నేహితులు, అధికారులు, బ్యాచిమేట్ల సందర్శనార్థం ఈయన మృతదేహాన్ని స్థానిక ద్వారాకా విల్లాస్ సమీపంలోని స్వగృహంలో ఉంచారు. పలువురు పోలీసు ఉన్నతాధికారులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం నూరిపోశారు. సౌమ్యుడు, వివాద రహితుడైన సి.ఐ పవన్ కుమార్ మృతి అటు కుటుంబ సభ్యులు, బంధువుల్లోను... ఇటు సహచర పోలీసు వర్గాల్లోను విషాదం నింపింది. అనంతరం పిల్లిగుండ్లకాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, సి.ఐ లు దేవానంద్, శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, జిల్లా, రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్, సూర్యకుమార్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత

**సిద్దవటం - సూర్యవాస్తవం, జూన్ 26:** కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు సిగం క్రిష్ణారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో టీడీపీ నాయకుల్లో కూడ అసంతృప్తి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉండటంతో నాయకులు ప్రజల్లోకి వెళ్లేందుకు సాహసించడంలేదన్నారు. త్వరలో టీడీపీ ఖాళీ అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉన్నందున నాయకులు వైఎస్ఆర్సీపీ పార్టీ పట్ల మొగ్గు చూపుతున్నారన్నారని ఆయన అన్నారు.

# అర్హులైన వికలాంగులకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తాం

**- హామీ ఇచ్చిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 26 :**

అర్హులైన వికలాంగులకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామీ ఇచ్చారు. గురువారం ఎమ్మెల్యే నివాసం వద్ద పెద్ద ఎత్తున ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రాలు సమర్పించారు. మదనపల్లి నియోజకవర్గ నలు మూలల నుండి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన దివ్యాంగులు తమ నివాసం కోసం ఇంటి స్థలాలను మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యేని అభ్యర్థించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మదనపల్లి నియోజక వర్గంలో ప్రతి దివ్యాంగుల కి ఇల్లు మంజూరు చేసే బాధ్యత తమ ప్రభుత్వానిద హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో దివ్యాంగుల ఆధ్వర్యంలో పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రలో భాగంగా మదనపల్లికి విచ్చేసిన చైతన్య రథాన్ని దివ్యాంగులతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో దివ్యాంగులకు పూర్తి స్థాయిలో న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర పార స్పోర్ట్స్ సెక్రటరీ రామస్వామి, గుంటూరు జిల్లా సెక్రెటరీ పారా స్పోర్ట్స్ సెక్రటరీ డాక్టర్ వై శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు జిల్లా పారా కమిటీ అధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, ట్రైని సంస్థ కన్వీనర్ సురేష్, దివ్యాంగుల నియోజకవర్గం అధ్యక్షులు వెంకటరమణ, మదనపల్లి పట్టణ అధ్యక్షుడు రెడ్డి బాబు, రూరల్ మండలం అధ్యక్షులు నరసింహులు, నిమ్మనపల్లి మండల అధ్యక్షుడు మంజునాథ్ లు పాల్గొన్నారు.






# జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకూడదు

**- బాల్య వివాహాల నిర్మూలనపై బాలికల్లో అవగాహన పెంచాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 26 :**

జిల్లాలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నాడు జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి కౌమార బాలికల సాధికారత - బాల్య వివాహాల నిషేధంపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమా వేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఐసీడీఎస్ పీడీ నాగమణి, ఈఓ ఖాజీ రఫీమున్నీసా, డీజీపీఓ మంజునాథ్, జెడ్పీ సీఈఓ శివశంకర్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, మెప్మా పీడీ విశ్వజ్యోతి, డీటీడబ్ల్యుఓ రామాంజనేయులు, డీఎండబ్ల్యుఓ రామ సుబ్బారెడ్డి, డీవీఈఓ వెంకటరమణ నాయక్, బీసీ వెల్ఫేర్ డిడీ ఖుష్బూ కొఠారి, సీఐ వెంకటేశ్వర్లు, సోషల్ వెల్ఫేర్ ఏఎస్డబ్ల్యుఓ దామోదర్ రెడ్డి, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, ఆయాశాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల పై ఉందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చిత్త శుద్ధితో పని చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు సంబంధించి వచ్చిన లెటర్లను పూర్తిగా చదివి అవగాహన చేసుకుని దానికి సమాధానం ప్రభుత్వానికి పంపిం చాలన్నారు. మండల, గ్రామ స్థాయిలో స్వచ్ఛంద సంస్థలతో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై పాఠశాలలు, కళశాలలోను బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. జిల్లాలోని అన్ని స్వచ్ఛంద సంస్థలకు సంబంధించి వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయాలని మహిళ శిశు సంక్షేమ శాఖ పీడీ నాగమణిని ఆదేశించారు.

18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు ఎక్కడైనా వివాహాలు జరిపిస్తే అలాంటి వారిపై కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల్లోను వివాహాలు జరిపిస్తే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ పరిధిలో మ్యారేజ్ సర్టిఫికెట్ లలో అమ్మాయిల పేరు తర్వాత డేట్ అఫ్ బర్త్ కోసం ఎవిడెన్స్ డాక్యుమెంట్ తీసుకోవాలన్నారు. సబ్ రిజిస్టర్ ఆఫీసులపై డెకాయ్ ఆపరేషన్ చేసి మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కోసం ఏ ఏ డాక్యుమెంట్లు తీసుకుంటున్నారో తాము పరిశీలి స్తామ న్నారు. జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగిం చాలన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా సంబంధి తశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా అమ్మాయి కనబడడం లేదు అనేది ఫిర్యాదు వస్తే దానిని సున్నితంగా డీల్ చేయాలని, ఫిర్యాదు వచ్చినప్పుడు పోలీసులు ఎలా స్పందిస్తారు.

అనేది చాలా ముఖ్యమని, బాధ్యతతో సున్నితమైన పద్ధతిలో తీసుకోవాలని తల్లిదండ్రులకు పోలీసులు ఎవిడెన్స్‌తో పాటు ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ఈ విషయమై పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ఇప్పటివరకు ఏమేమి మిస్సింగ్ కేసులు నమోదయ్యాయో జాబితా తయారుచేసి, టైం పీరియడ్ లోపు ఎస్. హెచ్. ఓలుడాక్యుమెంటేషన్ తయారు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 10 సూత్రాలలో మహిళలపై జరుగుతున్న నేరాలు కూడా ఒకటని, ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేందుకు పోలీసులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పాఠశాలలో అమ్మాయిలను ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ లలో భాగస్వామ్యం చేయాలన్నారు. మండల వారీగా వివిధ బ్యాంకుల్లో అమ్మాయిలకు బ్యాంక్,పోస్ట్ ఆఫీసులో అకౌంట్ లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# హర్సిలీ హిల్స్‌ను కార్పొరేట్‌కు అప్పగించే ప్రయత్నం

**- హర్సిలి హిల్స్ ను రాందేవ్ బాబా కి ప్రభుత్వం దారదత్తం చేస్తోందా .?**

**- హర్సిలి హిల్స్ ఉద్యోగులు కార్మికుల కడుపు కొడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**

**- యోగా గురువుకి హార్సిలీ హిల్స్ కొండను గిఫ్ట్ ఇస్తున్నారా ? సిపిఐ**

**- యోగా ప్రచారం హార్స్లీ హిల్స్ కొండ కోసమేనా.?**



**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 26 :**

హర్సిలి హిల్స్ అభివృద్ధి చేయమంటే అమ్ము కుంటారా అని సిపిఐ నాయకులు ఆరోపించారు. ఆంధ్రా ఊటిగా పేరు గాంచిన హర్సిలి హిల్స్ ను ప్రైవేటు వ్యక్తులకు అమ్ము కోవడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్టియు కార్యాలయం లో జరిగిన విలేకరుల సమా వేశం జరిగింది. ఈ సంద ర్భంగా సిపిఐ నాయకులు కృష్ణప్ప, మురళిలు మాట్లాడుతూ... దేశంలోనే గొప్పచరిత్ర కలిగిన హర్సిలి హిల్స్‌ని అభివృద్ధి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానిస్తుందన్నారు. పతాంజలి యజమాని రాందేవ్ బాబా తన వ్యాపార విస్తరణ కోసం మంచి వాతావరణ ఉంటుందని గుర్తించి హార్స్లీ హిల్స్ కొండను కాజేయడానికి ప్రయత్నం చేస్తున్నారని,ఈ ప్రక్రియ రెండు మూడు నెలలుగా జరుగుతుందని, అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం యోగా డేలు నిర్వహించి 300 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని, ఇప్పుడు యోగా గురువుకు హార్స్లీ హిల్సును గిఫ్టుగా ఇవ్వడానికి పూను కుందని,బాబా యోగా ముసుగులో హర్సిలి హిల్స్ ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చరిత్ర కలిగిన హర్సిలి హిల్స్ ని అభివృద్ధి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ యజమాని రాందేవ్ బాబా కు అప్పగించడం సరైనది కాదని,దీనిని సిపిఐ పూర్తిగా వ్యతిరేకిస్తుం దన్నారు. రాందేవ్ బాబా కు ప్రభుత్వ యంత్రాంగం రాచ మర్యాదలు చేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చేతనైతే హర్సిలి హిల్స్ కి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, టూరిజం డెవలప్ చేయాలే తప్ప కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, కొండపై ఒక్క సెంటు భూమి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిన సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను, ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలు, కలుపుకొని ప్రజా పోరాటాన్ని కొనసాగి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర శేఖర్, దివాకర్, నారాయణమ్మ పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే అందరి నినాదం కావాలి

**మదనపల్లి -సూర్య వాస్తవం, జూన్ 26 :**






డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే అందరి నినాదమని, డ్రగ్స్‌ను అంతం చేసేందుకు విద్యార్థులు నడుం బిగించాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష పిలుపునిచ్చారు. మదనపల్లె పట్టణంలోని సీఎస్ఐ జేసీఎం కమ్యూనిటీ హాల్‌లో డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, డిఎస్పీ మహేంద్రలు హాజరయ్యారు. డ్రగ్స్‌ని అంతం చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మదనపల్లె పట్టణానికి చెందిన వివిధ కళాశాలల నుండి సుమారు 5వేల మందికి పైగా విద్యార్థులు, మెడికల్ ఆఫీసర్లు,వైద్య సిబ్బంది హాజర య్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ ఇటీవల కాలంలో డ్రగ్స్ మాఫియా రంగంలోకి దిగి మత్తు పదార్థాలను విక్రయించేందుకు వివిధ కోణాలను అవలంబి స్తోందన్నారు.అందులో ముఖ్యంగా విద్యార్థులను పావులుగా చేసు కుంటోందన్నారు. కొంత మంది డ్రగ్స్ కు సులభంగా లొంగిపోవడం జరుగు తోందని వివరించారు. దీనివల్ల డ్రగ్స్ సామ్రాజ్యం విస్తరిస్తూ పలువురిని బానిసలుగా మారు స్తోందన్నారు. ఇందులో భాగంగా ఎంతోమంది యువత కేసుల్లో ఇరుక్కుని, తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటూ, తల్లిదండ్రులకు కంటతడి పెట్టిస్తూ కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు.

కాబట్టి డ్రగ్స్ ను నివారించేందుకు మనందరం నడుము కట్టాలని పిలుపు నిచ్చారు.ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ నివారించేందుకు నడుం బిగించాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల జీవితాలు చిన్న భిన్నం అవుతున్నా యని, తద్వారా బంగారు భవిష్యత్తు ఉన్న యువత చీకటిలో మగ్గి పోవాల్సిన దుస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ డ్రగ్స్,గంజాయిని అంతమొందించాలని,2047 నాటికి విద్యార్థులు వికసిత్ భారత్ లో ముఖ్య భూమిక పోషించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజం, డ్రగ్స్ రహిత మదనపల్లె నిర్మాణంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు,తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ.... దేశం, రాష్ట్రం పటంలో మదనపల్లె అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలంటే కేవలం విద్యార్థుల వల్లే సాధ్యమన్నారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులు అన్న సూక్తి కరెక్టుగా మదనపల్లె విద్యార్థులకుసరిపోతుందన్నారు. మదనపల్లె విద్యార్థులు ఎంతో ప్రతిభా వంతులని,ఏ విషయాన్ని అయినా అవలీలగా అవగాహన చేసుకుని,సమ సమాజ నిర్మాణం కోసం ముందడుగు వేస్తారన్నారు. ప్రస్తుత డ్రగ్స్ రహిత మదనపల్లెను నిర్మించుకోవడంలో విద్యార్థులే కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. కొంతమంది మాఫియా విద్యార్థులనే లక్ష్యంగా చేసుకునేందుకు పావులు కదుపుతారని వారి ప్రలోబాలకు లొంగకుండా చాకచక్యంగా వారిని చట్టానికి పట్టి వ్వాలని సూచించారు.ఎక్కడైనా సరే డ్రగ్స్ సరఫరా జరుగుతున్నా,విక్రయాలు చేపడుతున్నా, డ్రగ్స్,గంజాయి వినియోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీనెంబర్ 7995699097 కానీ, మదన పల్లె డిఎస్పీ 9440796738 నెంబర్లకు కానీ వెంటనే సమాచారం అందించి డ్రగ్స్ ను పూర్తిగా అంతం చేసేందుకు సహకరిం చాలన్నారు. విద్యార్థులు విద్యపై ఏకాగ్రత సాధించి తమ లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖ రాలను అధిరోహించా లన్నారు. స్టేజిపైన ఉన్న వారందరూ మీ స్థానం నుంచి వచ్చిన వారమేనన్నారు. కావున ప్రతి విద్యార్థి స్ఫూర్తి దాయకంగా విద్యను అభ్యసించి ఉన్నత పదవులను అలంకరించి ఇలాంటి స్టేజీలపై కూర్చోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరి బాధ్యతగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్థానిక మిషన్ కాంపౌండ్ నుంచి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంపై ప్రజలను చైతన్యం చేసేందుకు అవగాహన ర్యాలీ చేపట్టగా ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్, డిఎస్పీలు జెండా ఊపి ప్రారంభించారు. మిషన్ కాంపౌండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం, చిత్తూరు బస్టాండ్,టౌన్ బ్యాంక్ సర్కిల్, బెంగళూరు బస్టాండ్,అనిబిసెంట్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్రూర్,తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి,పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ,ఎల్ఎంసి కాలేజ్ ప్రిన్సిపాల్,పాస్టర్ రెవరెండ్ అబ్రహామ్,టూ టౌన్ సీఐ రామచంద్ర, ఎస్సైలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆర్.పిలు, అంగన్వాడీలు, మెప్మా సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )